ఆంధ్రభూమి వివిధ వార్షికోత్సవ సంచిక

ఆదివారం 15-12-1968

కవితా స్వరూపము

—బి. వి. బి. రవి

సుఖదుఃఖ సమ్మిశ్రితమైన జీవితమును మానవుడు తన అపార మేధాశక్తిచే ఆనందమయముగా, రసమయముగా తీర్చిదిద్దుకొనుటకు అనాదినుండి యనవరతముగా ప్రయత్నించుచున్నాడు. సృష్టియందలి మిగతాప్రాణులిట్లుకావు. మేధాసంపత్తిచే కొరవడి అవి సుఖదుఃఖములకులోనై పరమార్థ ప్రతిపాదకమగు జ్ఞానానందమును బొందకసంసార సాగరమందు కాలచక్రమహిమచే పరిభ్రమించుచున్నవి. ఇక దేవతలస్థితి ఇందుకు భిన్నము. దైవదత్తమైన భోగములనుభవించుచు సుఖసాగర డోలికలలో తేలియాడుటే వారి ధ్యేయము. జ్ఞానోదయ మూలకమగు దుఃఖదేవత వారిని వరించదు. అందువల్ల వారికి సుఖమే పరమలక్ష్యమై స్వర్గమేశాశ్వత నివాస సాధ్యమైనది. అంధకారములేనిదే ప్రకాశమహిమ ద్విగుణీకృతముకానట్లు దుఃఖమెరుగని, వారు సుఖదుఃఖాతీతమైన పరమార్థమును గ్రహించజాలకున్నారు. కాని మానవుని విషయముపై జీవకోటి మరియు దేవతలకన్న మిన్నయై భిన్నమైంది. మానవుడు తానానుభవించు సుఖదుఃఖములకతీతమై, సుదూరమై మిలమిలప్రకాశించు శాశ్వతానందమున న్వేషించుచున్నాడు. ఇట్టి లక్ష్యము దేవతలలోను, ప్రాణికోటియందును గోచరించదు. అందువలన మానవుడు జీవులలోనేగాక దేవతలలోనైతము ఉత్తముడని శాస్త్రములు ఘోషించుచున్నవి.

ఆనందప్రాప్తియే మానవుని ప్రథమ లక్ష్యమని తద్ప్రాప్తికై యనవరతము సాధనజేయుచున్నాడనుటకు మన ఇతిహాసములు, సాహిత్యము, కళలు, సంస్కృతి ప్రబల నిదర్శనములు. ఈ ఆనందము శారీరకము, మానసికము యని రెండువిధములు. వాసనాభూమిష్ఠమైన ఈ సృష్టియందు రమించుట శారీరకానందము. ఇంద్రియలకులొంగక స్వార్థమును పరిత్యజించి హృదయ విస్తారము గావించుకొనుట మానసికానందము. శారీరకానందమందు తృప్తిబొందని హృదయము మానసికానందమునకులోనై అనిర్వచనీయమై, అలౌకిక భావప్రణవమైన రసానుభూతినిబొంది విక్రమించును అట్టి అలౌకిక భావములకు రూపకల్పనగావించినకొలది కళలు జన్మించి మానవజగత్తును బ్రహ్మానంద ప్రతిపాదకమగు రసానందాన్వేషణమందు నోలలాడించినవి. అందు వాణీరూపము చాల్పి అనాదినుండి విశ్వజనమనమును రంజింపజేయుచు లలితకళగా రాణించినది కవిత.

మానవునిజ్ఞాన వికాసములతోపాటు కళారాధన యందు అద్భుతమైన పరివర్తనము కల్గినది. తపశ్శీలురైన కవివరులచే కవితా కళాదేవత సర్వాంగ సౌష్ఠవము నొంది జగన్మోహనాకృతి దాల్చి మానవాళి ఊషర క్షేత్రములను పీయూష వర్షధారచేసస్యశ్యామలముగ నొనరించినది. వాగను శాసనిచేరూపు సంతరించుకొనిన తెలుగు కవిత, కవి బ్రహ్మగారిచే యవయవ పుష్టినొంది, కవి సార్వభౌమునిచే దిగ్విజయ యాత్రనలిపి ఆంధ్రభోజునిచే అందలము మోయించుకొని, గండపెండేరము తొడిగించుకొని విజయోల్లాసముచే చిందులు ద్రొక్కి ఆంధ్రావళిని సంతుష్టాంతరంగుల నొనరించెరి. ఒక్క తెలుగులోనే గాక విశ్వ భాషలందు సైతము ఈ కవితాదేవత సమ్యక్ వికాసము నొంది, నిఖిల మానవ మానస రాజ్యములను పాలించి, శాసించి, జాగృత మొనరించి రమణీయ కళా విలసనముచే విశ్వమును మోహింప జేసినది, సుఖదుఃఖాదులచే కాలచక్ర ప్రభావాదులచే విసుగు విరామము లేకుండభవసాగరమందుపోర్లాడు ప్రజా సీకమునకు తన మోహన శక్తిని ప్రదర్శించి వారి హృదయములను రంజింప జేసి బ్రహ్మానంద సహోదరానందాను భూతిని గల్గించు శక్తి ఒక్క కళకే గలదని ఘంటా పథముగ జెప్పవచ్చును. ఈ కళా సమూహములో కవితా కళ ఒకటి. అమోఘమైన ప్రతిభతో అఖండమైన జేజస్సుతో సహృదయ హృదయావర్జకమగు ఈ కళ ప్రాచీనులు అద్వితీయముగా తీర్చిదిద్దిమహోత్కృష్టత్వము సాధించినారు వారి యపూర్వ సాధనా ఫలితముగ కవిత అమృతకళశము వలె సహృదయములకు విశ్రామ మొసంగు చున్నది. అనగా ఎచ్చటను విక్రమించని హృదయములు ఇందువిక్రమించు చున్నవని యర్థము నిరాశా నిస్పృహలతో వ్యథ చెందిన మానవులలో ఆశాదీపమును రేకెత్తించి, దుఃఖభూమిష్టమైన జీవితమును ఆనందమయముగా రసమయముగా సాక్షాత్కరింప జేయునది కవిత. మహామహిమోపేతమైనఈకవితారూపమును వికృత మొనరింప బూనుకొనుట కవితా స్వరూపమును. దాని ప్రతిభామాహాత్మ్యములను గ్రహించక పోవుటయే, కవిత యనగేమి? ఈ ప్రశ్నకు సమాధానం నొసగుట సాధ్యము గాదు ఒకవేళ కవితాస్వరూపము భావ్యరూపము అవగతమైనను అదియే కవితా విషయక సంపూర్ణ జ్ఞానము కానేరదు దాని అంతస్తు అగాధ అపారసాగరమువంటిది. తద్ స్వరూప జ్ఞానము తపశ్శీలురైన కవుల కే సాధ్యము. ప్రాచ్య పాశ్చాత్య కావ్య సిద్ధాంతముల ననుసరించి ఈ వ్యాసము నందు కవితా స్వరూప నిరూపణ ప్రయత్నం జేయబడుచున్నది.

కవితా యన నేమి?

కవిత యన నేమి? ఈ చిన్నప్రశ్న విశ్వకవుల మస్తిష్కములను కలవరపరచినది. మనప్రాచీనభారతీయ లక్షణ శాస్త్రవేత్తలు కవితను కావ్య దృష్టితో నిర్వచించినారు. కావ్యత్వమున కాధారభూతమగు మూలతత్వం నన్వేషించుటయేలక్షణగా కావ్యాత్మనుగూర్చి చర్చించుటయే వారి ప్రధాన విషయ మైనది. కవిత కావ్యాత్మ ఈ రెండు పదదృష్టితో భిన్నములుగా దోచినను ఆర్థదృష్టితో ఏక విషయ ప్రతిపాదకములే యగుచున్నవి. మొదటి పదమగు కవిత వలన కవితాస్వరూపం విదితమగుచుండ రెండవ పదమగు "కావ్యాత్మ" వల్ల కవిత శాఖారమగు మూలతత్వం తెలియు చున్నది. కవితాతత్త్వం నెరిగిన తర్వాత దాని బాహ్యరూపమును సులభముగ సాక్షాత్కరించుకొనవచ్చును. ఇంతకు కావ్యమనగా కవితా సమూహమే గదా. కావున కవిత కావ్యాత్మ ఇవి రెండును ఒకే విషయమును బోధించునవని వేరుగా చెప్పనవసరంలేదు. కావున కావ్యాత్మ సమీక్షణమే కవితాతత్త్వ నిరూపణ వివేచనము. ఈ కావ్యాత్మ నిరూపణ మందు ప్రాచీన లాక్షణికులు విశేషముగా పరిశ్రమించి సూక్ష్మ దృష్టితో అనేక కావ్య సిద్ధాంతములను వెలువరించినారు. ఆ సిద్ధాంతముల పరిణామమే అలంకారిక షట్సంప్రదాయములు అవి క్రమముగ రస అలంకార, రీతి, వక్రోక్తి, ధ్వని మరియు ఔచిత్య సంప్రదాయములుగా కావ్య ప్రస్థానములుగా స్థిరమై లక్షణ శాస్త్రమను పేరుతో స్థిరప్రతిష్ఠ గడించుకొన్నవి, ఆ కావ్య ప్రస్థానములను పరిశీలించిననే గాని కావ్యాత్మ లేకకవితా తత్త్వం బోధపడనేరదు. కావున ఇందు లక్షణ సంప్రదాయ పరిచయమును మరియు అందు ప్రతిపాదింప బడిన కావ్యాత్మ విషయక సిద్ధాంతములను గూర్చి సంక్షిప్తముగ వివరించ నైనది

రస సంప్రదాయము:

బ్రహ్మచే ఉపదేశము నొంది కావ్య లక్షణ ప్రకరణమునకు నాందీ ప్రస్తావనా శ్లోకమును పాఠంతరరస సంప్రదాయమును తొలుత నందికేశ్వరుడు నెలకొల్పినాడని రాజశేఖరునిగ్రంథము వల్ల తెలియుచున్నది. కాని నందికేశ్వరుని రససిద్ధాంత విషయక గ్రంథము ఇంతవరకు లభించలేదు. లభ్యమైన గ్రంథములలో రససిద్ధాంత మునకు లక్షణ శాస్త్రమునకు మూలమైనది, భరతుని నాట్యశాస్త్రము. అందువల్ల ప్రాచ్య లాక్షణికులలో భరతుడు ప్రథమాచార్యుడు కీర్తి నలంకరించినాడు అతడు నాట్యశాస్త్రమును నాటకము దానిలక్షణములను గూర్చి వ్రాసినాడు ప్రత్యేకముగ కావ్యమునుగూర్చి కవితను గూర్చి లక్షింప కున్నను రసానుభూతియే కావ్యాత్మ యని అని ఉద్దేశ్యము ఈ సంప్రదాయమునకుమూలాధారమైన సూత్రము "విభావానుభావ వ్యభిచారి సంయోగాద్ రస నిష్పత్తిః అనునది అనగా విభావము అనుభావము మరియు వ్యభిచార భావముల సంయోగము వల్ల రసము ఉద్భవించునని శాస్త్రము ఈ సూత్ర వాక్యమును శ్రీశంకుడు భట్టలోల్లుడు అనునవ గుప్తుడు మొదలగు లాక్షణికులు తమతమ మతానుసారముగా వ్యాఖ్యానించి ఈ రస సిద్ధాంతమును అతిక విస్తార మొనరించి కావ్యాత్మ రసాను భూతి యని స్పష్టముగా వచించినారు రసానుభూతి యనగా మానవుని భావములను పరిష్కరించి వాసనాలోకము నుండి కడతేర్చి అ లౌకికమైన ఒకనొక మధురామృతమును సేవించుటకు యోగ్యులుగా నొనర్చుట యని భావము. ఈ రసాస్వాదనమును పండితులే గాకపామరులు సైతము అనుభవించి హృదయ విస్తారము గావించుకొనుట కర్హులుహృదయ విస్తారమనగా స్వార్థ దుఃఖములను పరిత్యజించి విశ్వమోహన రూపముతో ఏకీభవించుటయని తాత్పర్యము నాటకము ద్వారా ఇట్టి రసాను భూతిని కలుగ జేయవచ్చునని, అదియే నాటకాశయమని భరతుడు స్పష్టముగా పేర్కొన్నాడు నాటకము ఉన్నతమైన సాహిత్య ప్రక్రియ నాటకాంతస్సాహిత్యమ్ కావున అతనిసిద్ధాంతము కావ్యమును కవితను ప్రభావితము జేయుచున్నది ఇట్లు కావ్యాత్మ రసానుభూతి యని భరతుని ఉద్దేశ్యమైనట్లు తెలియుచున్నది, ఈ సిద్ధాంతమును పలువురు అధికప్రచారముగావించి నారు. రసానుభూతి యనగా భావ విస్తారమువల్ల కలుగు ఆనందము కావున రస మనగా భావోత్పాదినీ శక్తి

అలంకార సంప్రదాయం;

అలంకారములే కావ్యాత్మ యని ఘోషించిన వారిలో భామహ, దండి మొదలగు లాక్షణికులు ముఖ్యులు వీరి దృష్టిలో పాఠకుడు ఆనందాను భూతిని బొందుటకు కవితలో ప్రయోగింపబడు అలంకారములే కారణములు, అలంకార

(మిగతా 6వ పేజీలో)

నీవెరుగని నిజం

—జె. భాగ్యలక్ష్మి

బెజవాడ స్టేషన్లో మెయిలు కోసం ఎదురు చూస్తున్నాడు భాస్కర్. ఇంతలో పద్మ పనిపినించింది. పద్మేనా అని అనుమానంతో పరికించి చూశాడు. అవును పద్మే. గొంతు సవరించుకుంటూ దగ్గరకు వెళ్లాడు.

హలో గుర్తున్నానాండి ?

ఉలికి పడి చూసింది. చాలా చిక్కిపోయింది. మనిషిలో చాలా మార్పు వచ్చింది అనుకున్నాడు భాస్కర్. బుగ్గల్లో ఆ నునుపు. కళ్లలో ఆతళుకు లేవు.

"మీరా? ఎంతవరకు?" అందితను. "విశాఖపట్నంవెడుతున్నాను రామాన్ని చూడాలని" ఆమె మొహం పరిశీలనగా చూస్తూ అన్నాడు.

కాస్సేపు ఎటో చూస్తూ వూరుకుంది తర్వాత నెమ్మదిగా "ఇప్పుడేమి చేస్తున్నాడతను?" అని అడిగింది.

"పరోక్షైవేటు ఫర్మ్‌లో డిప్యూటీ డైరక్టరుగా ఉంటున్నాడు"

"ఊహూ"

పద్మని ఇంకొంచం ఉడికించాలని పించింది భాస్కరాని "వాడి జీతమెంతో తెలుసా అండీ? ఆరు వందలు పెనిక్. అలవెన్సులూ అవీ కలిసి తొమ్మిది వందలదాకా వస్తుంది. ఫర్‌నిష్డ్ క్వార్టర్సు. రాజ భోగమనుకోండి మనిషి కూడా బాగా యాపిల్ పండులా మారిపోయాడు."

పద్మయేమీ కుతూహలం చూపించలేదు. దూరంగా రైలు పట్టాల మీదుగా కనిపిస్తున్న ఎర్ర దీపం కేసి చూస్తోంది.

"ఇంతకీ మీరెక్కడుంటున్నారు? మీ వారేం చేస్తున్నారు? పిల్లలా?"

ఇంజనొకటి భయంకరంగా కూసింది పద్మ తలవంచుకుంది." నాకింకా పెళ్లే కాలేదు."

"అదేమిటి? ఏలాఖాధికారితో, వారిపొరిటర్నుడనో చేసుకుని వుంటారని చెప్పాడే రామం. మీరా ఉద్దేశ్యంతోనే రామాన్ని వద్దన్నారటగా. ఆస్టరాల్ యమ్. ఏ. అనుకున్నారటగా వాడి గురించి."

"ఇదంతా రామమే చెప్పాడా?" విస్మయంగా అడిగింది.

"వాడు నాకెంత స్నేహితుడో మీకూ తెలుసు. నాజగ్గర వాడేదీ దాచుకోడు."

"మంచిదే" మెల్లగా నిట్టూర్చింది.

"మరి? ఉత్తరాలు మరలా వ్రాస్తావేమిటి?

మీర్మైనా ఆశలు పెట్టుకున్నారేమో పాపం కాని మావాడికి పెళ్లయింది. ఈ మధ్యనే బంగారం లాంటి కొడుకు పుట్టాడు.

పిచ్చిగా చూసింది. పద్మ "భాస్కరంగారూ మీ వ్యంగ్యాలు, నిష్ఠురోక్తులు నన్నేమీ చేయలేవు. నాకతని అడ్రసు కావాలి. ఇవ్వాలనుంటే ఇవ్వండి. లేకపోతే పూరుకోండి,"

పెద్దగా కూత వేస్తూ మెయిలు కనుచూపు మేరలో వస్తోంది.

భాస్కరం జేబులోనుండి ఏదో బిల్లు లాంటి కాగితం లాగి దాని వెనుక రామం అడ్రసు హడావిడిగా గిలికాడు.

"థ్యాంక్సండీ" అంటూ ముందుకు కదిలింది పద్మ మెయిలు వచ్చేసింది. జనం, కోలాహలం పద్మను ఏదో అడగాలని కూడా అడగలేక పోయాడు భాస్కర్. తను గుంపులో కలిసిపోయింది.

* * *

ఆఫీసునుండి వచ్చి. కాఫీ ఫలహారం పూర్తిచేసి తన చిన్నారి కోదుడుతో ఆడుకొంటున్న రామానికి అతని భార్య ఒకకవరుఅందించింది. ఎవరు వ్రాశారా అని అడ్రసు కేసి చూశాడు. ఆ చేతి వ్రాత ఎక్కడో చూసినట్లనిపించింది. కవరు బరువుగా కూడా వుంది. ఎవరు వ్రాశారో మరి...

"బావా"

ఈ ఉత్తరం ఎవరిదో కనీసం లీలగా నైనా గుర్తొస్తే ఇది స్వాంతం చదవటం మానేస్తాడేమోనని భయం. ఎంతయినా సాహిత్యం ఆకళింపు చేసుకున్న సహృదయుడివి. నా కోరిక మన్నించి దీన్ని పూర్తిగా చదువు...

రామానికి తెలిసి పోయింది ఎవరు వ్రాశారో. ఇంకెవరు? ఆ నయవంచకి నమ్మక ద్రోహి అయిన పద్మే. కొత్త పాచికలు వేయాలనిచూస్తూ పుందేమో పూర్ క్రీచర్. తనకు పెళ్లయిపోయిందని, హాయిగా రోజులు వెళ్లదీస్తున్నానని తెలిసి నట్టులేదు.

ఉత్తరం చింపేద్దామా అన్నంత కసి పుట్టుకొచ్చింది. "పోనీ చదువుదాం" అనుకొని చదవటం మొదలు పెట్టాడు.

"నీది మొదటి నుండీ సుకుమారమైన మనస్తత్వం. ఆవేళ వరుడివి. నీలోని మంచితనం నన్నాకర్షించింది....

ఆకర్షిస్తుంది. ఎందుకాకర్షించదూ. పెళ్లి పెడాకులూ కాలేదా ఏమిటి? పాగడ్డలతో బోల్డా కొట్టించాలని చూస్తోంది. వద్దు తల్లీ వద్దు నీ పిచ్చిలో పడి అయిన వాళ్లందరి దగ్గరా అవమానాలు పొందాను" నీకూ నీపాగడ్డలకూ దండం.

"దానికితోడు మరకు చుట్టరికమూ వుంది. మన వివాహానికి అడ్డంగులూ వుండవనే అనుకున్నాను. నీవైనా నాన్నగారిని అడిగితే జాగుంటుందనీ చెప్పాను మీకు తెలుసు నాన్నగారంటే నాకెంత సింహ స్వప్నమో. ఒక మాటలో చెప్పాలంటే తను నిరంతరుడు. మంచో, చెడో తనకు తోచింది చెయ్యాలి. ఇవతలి వాళ్ల వ్యక్తిత్వం. అభిరుచులు పనీ తనకు పట్టవు...

ఈ పొందాతన కెందుకూ? ఇరిగిన దాంట్లో తన తప్పేమీ లేదని సమర్థించుకొంటూరి కాబోలు ఇన్నేళ్ల తర్వాత

(మిగతా 4వ పేజీలో)

నిధి

వెంచాశా

దూరప్రయాణం బస్సులో చేయడం నరకంగానూ, తమాషాగా నుంటుంది. హైదరాబాదులో బయలుదేరిన బస్సు నార్కెట్ పల్లిలో కొంచెం సేపు ఆగింది. ప్రయాణీకులు కొంత మందిదిగి స్టాల్‌లో టీత్రాగి సిగరెటు ముట్టించి... బాగా చలిగావుండటంచేత తాము చేసుకున్న స్వెట్టర్లుమప్లర్లు-కొంత మంది కోట్లు సవరించుకుని బద్దకంగా మళ్ళీబస్సులోపచ్చి కూర్చున్నారు. అది నిద్రవేళైనా, బస్సుకుదుపుకు, అదిచేసే శబ్దానికి నిద్ర పట్టినట్టున్నా పూర్తిగా నిద్రపట్టదు. కొంచెం సేపు కోడికునుకు మళ్ళీమెలుకువ. కొంతమంది ఏదో మాట్లాడుకుంటున్నారు. ప్రయాణీకులందరూ స్నేహితుల్లాగే ఉంటారు. అప్పాయంగా రాజకీయాలు, హైదరాబాదులో విద్యార్థుల ఉద్యమంలో జరిగిన అల్లర్లూ...ఇంకా ముఖ్యమంత్రి వలుకుబడి పెరిగిందని...ఇందిరాగాంధి మొగ్గతొడిగిన గులాబీవువ్వుఅని...ఇంకా అనేకం...ఇంతకుక్రితంరోజు బెజవాడ రోడ్డుమీద జరిగిన యాక్సిడెంటును గురించి...ఒకళ్ళుఒకటి చెప్తుంటేమరోరు మరోటిచెప్తారు. డ్రైవరు తాపీగా"టీ" ముగించుకుని సీట్లోకూర్చున్నాడు తలకు మందమైన ఖాకీగుడ్డ చుట్టుకున్నాడు. బీడీముట్టించి...గట్టిగా ఒకదమ్ములాగి బస్సుస్టార్ట్‌చేశాడు పెద్దశబ్దంచేసుకుంటూ కదిలింది. స్పీడ్ అందుకునేవరకు గర్భిణి స్త్రీనడకలా...నెమ్మదిగా హుంచాగా.. వెళ్తూ... "రేస్" గుర్రంలా పరుగెత్తుతున్నది. చలిఎక్కువగా ఉండటంవల్ల అందరూ గువ్వలల్లే కూర్చున్నారు. బస్సులో-

నాకెందుకో ఎవ్వరితోనూ మాట్లాడబుద్ధిగాలేదు. బస్సువేగంతోపాటు నా ఆలోచన్లుకూడాపరుగెత్తుతున్నైజానికి రామయ్యగారు కళ్ళలో మెదులున్నారు.

జానకి రామయ్యగారిని తల్చుకున్నప్పుడల్లా మా వూరు- మావూరి వాతావరణంజ్ఞాపకంవస్తుంది. జానకిరామయ్యగారు సన్నగా పల్చగా... వృద్ధాప్యంవల్ల శరీరం శిథిలమైనప్పటికీ వంగి... తమ పొడుగాటి చేతులు ఊపుకుంటూ నెమ్మదిగా నడుస్తూ కన్పిస్తారు.

ఆయన రిటైరయి సుమారు ముప్పై సంవత్సరాలు దాటింది, నాకు బాగా గుర్తు. నా కప్పుడు పన్నెండేళ్ళుంటాయి. మా వూరు రాజేంద్రప్రసాదు ఏదో మీటింగ్ సందర్భంలో వచ్చినపుడు రాజేంద్రప్రసాదు రావడానికి ఆయన రిటైర్ అవడానికీ ఏ సంబంధం లేదు. ఆయన వచ్చినపుడు మా వీధి చివర భాళీస్థలంలో పెద్దపందిరి వేసేరు. చాలా మంది జనం వచ్చేరు, మా వూళ్ళోబాగా మాట్లాడ గలిగిన వ్యక్తి చంద్రమౌళి గారని ఒకాయన ఉండేవారు. ఆయన చాలా అద్భుతంగా మాట్లాడేరు. రాజేంద్రప్రసాద్ ఆయన్ను మెచ్చుకోవడమే గాక- ఆయన ఒక ప్రత్యేకమైన వ్యక్తి అని అలాంటి వాళ్లు ఊరికి ఒకరుంటే దేశానికి విపరీతమైన "శక్తి" వస్తుందని చెప్పేరు, అప్పటికి మావాన్నగారు ఈ లోకం విడిచి పది సంవత్సరాలైంది. ఆ మీటింగ్‌కు వచ్చిన జానకి రామయ్యగారు నా బుజం చరిచి- నీవు గూడా అంతటి వాడవు కావాలోయ్ మీ నాన్నగారి పేరునిలబెట్టాలి. అప్పట్లో చిన్నతనంలో పోగొట్టుకున్న నాతండ్రిని గురించి చాలా వివరాలు చెప్పేరు క్లుప్తంగా. ఆ ఊరికి సింహం లాంటి వారని అలాంటి వ్యక్తిని చూడలోమనీ ఇంకా ఏవేవోచెప్పేరు. జానకిరామయ్యగారు మా ఇంటి పక్కన ఉండేవారు. మా నాన్న గారంటే ఆయనకు చాలా అభిమానం. ఆయన మాటల్ని బట్టి చూస్తే..... నా చదువు ఏదో విధంగా అతి కష్టం మీద ముగించుకుని స్వంత ఊరు ఆనవడే ఆ ఊరునే వదలి అనేక ఊళ్ళు తిరిగేను. కొన్నాళ్ళు రాష్ట్రేతర ఆంధ్రుణ్ణిగా కూడా ఉండవలసి వచ్చింది. ఏ ఊరు వెళ్ళినా ఎక్కడికి వెళ్ళిన జానకి రామయ్యగారు కళ్ళల్లో మెదుల్తూనేఉంటారు. ఆయనలోనన్నా కర్షించినవి. చాలా ఉన్నాయి. ఆయన చాలా"తృప్తి" గల మనిషి. ఆయన అవసరాలుచాలా తక్కువ. కోరికలు అసలు లేవనే చెప్పవచ్చు. ఆదర్శాలున్నాయి.

దేని విషయమైనా సమగ్రంగా నిస్పాక్షికంగా ఆలోచించి ఒక అభిప్రాయానికి వస్తారు. మితభాషి. ఏదో విధంగా ధనార్జన చేయడం ఆయనకు గిట్టదు. ఆయన దృష్టిలో ధనానికి ఎంత విలువ ఉందో బూడిదకూ అంతే విలువ ఉంది. ఆ మాటకొస్తే బూడిదే చాలా ఉపయోగమైనది. అంటారు. భోజన ప్రియులను చూస్తే ఆయనకు అసహ్యం. బ్రతకడానికి తింటాము. తిన డానికిబ్రతకడం లేదు. అంటారు.ఆయన మాటలు చాలా నిశితంగా ఉంటాయి. ఆయన ఒక పూలే భోంచేస్తారు, రెంతో పూట పల్చగా ఏదైనా ద్రవ పదార్థం తీసుకుంటారు. రిటైరయిం తరువాత ఆయన కాలక్షేపానికి ఏదో ఒక పనిలో నిమగ్నులై ఉండేవారు. ఆయన దైనిక చర్యలో రాట్నం వడకం ఒకటి. అలా అని ఆయన్ని బొత్తిగా గాంధేయుడు అని అనడానికి వీలులేదు. ఆయన నమ్మకాలు ఆయనవి. సాయంత్రం రెండు మైళ్ళయినా నడుస్తారు. ఆయనకు చీట్ల పేక అంటే సరదా. ఆ ఆటలో కొన్ని గంటలు ఈప్రపంచాన్ని మరచి పోతారు. ఆ తర్వాత క్రాస్ వర్డ్ పజిల్స్ ఆయనకున్న ఆంగ్ల భాషా పరిజ్ఞానానికి ఆయన ఒకదిశనరీతయారు చెయ్యొచ్చు. ఊళ్లో ఎలాంటి సమస్యలు వచ్చినా తెలివిగా ఆలోచించి తనకు తోచిన సలహాలు ఇస్తారు. రాజకీయాలన్నా ముఖ్యంగా స్థానిక రాజకీయాలంటే బొత్తిగా గట్టిదు. ఆయన్ను చాలాసార్లు మునిసిపల్ ఎలక్షన్లకు నిలబడమని పుర ప్రముఖులు చాలామంది బలవంతం చేసేరు, ప్రతిసారీ ఆయన ఆ విషయం వచ్చినపుడు పెద్దగానవ్వి... వా కెందుకోయ్ ఇవన్నీ... అనేవారు. ఆయన దృష్టిలో పుర ప్రముఖులందరూ కుర్రకారు. ఒక్క నవ్వులో వాళ్ళనందర్నీ చిత్తు చేసేస్తారు. ఆయనకు గట్టిగా బదులు చెప్పడానికి ఎవరూ సాహసించరు. మళ్ళీ ఆయన స్టేటస్ చూద్దాము... చివర్న మెంటులో ఏదో చిన్న ఉద్యోగం చేసి రిటైర్ అయినవారు. పెర్షన్ అంతా కలిపి యాభై రూపాయలు రాదు.

ఆయనకుఏవరిసహాయమూఅక్కర్లేదు ఎవర్నీ ఏమీకోరరు ఆయనకొడుకు పెద్దవాడై ఏదోఉద్యోగంచేసుకుంటున్నాడు ఎక్కడో సంసారికి బాధ్యతలు ఆయనకు ఎక్కువలేవు. ఆరున్నఇంటికి ఆయన ఆయనభార్య లలితమ్మగారు అభిషేకులు లలితమ్మగారినిచూస్తే కేవలం ఆ అమ్మవారు పార్వతిని చూసినట్టే ఉంటుంది. వారిద ఆదర్శ దాంపత్యమని వేరే చెప్పనక్కర్లేదు, జానకిరామయ్యగారిలో ఒక దురలవాటుమాత్రం ఉండేది. (నా దృష్టిలో ఆయిన నిద్రలేచేటప్పటికి కనీసం తొమ్మిదిగంటలవుతుంది. ఎండా కాలమైనా చలికాలమైనా...ఎప్పుడు నిండా ముసుగుపెట్టుకుని పడుకుంటారు ఆయనలోని ఆకర్షణవల్ల వారింటికి తరుచువెళ్తూండేవాణ్ణి, ఎప్పుడువెళ్ళినా మీనాన్నగారంతపాడిని అ వాలోయ్ నీవు...నీవుతప్పక అవుతావు నాకునమ్మకముంది అనేవారు. నాకు అలాఅన్నప్పుడల్లా చాలాసంతోషంగా ఉండేది. అంత వాళ్ళవడం అంటే ఏమిటో తెలిసేది కాదు నాకు. బాగా చదివి...పెద్ద హోదాలోఉండి నలుగురికి సహాయం చేసి మంచి అనిపించుకోవాలోయ్ అంటుండేవారు మంచిఅంటే ఎలాంటిది అని తెలిసేదికాదు. ఆయన ఏదిచెప్పినా నాకు సంతోషంగాఉండేది. మా స్కూల్లో పరీక్షలై మార్కులుచెప్పినపుడు ఆయన దగ్గరకువెళ్లి చెప్పేవాణ్ణి, ఒకసారి నాకు లెఖల్లో నూటికినూరు మార్కులు వచ్చేయ్. అదివిని ఆయన పరమానందభరితులైనారు. ఇప్పటికీ నాకుబాగా జ్ఞాపకం. ఆయన నాబుజం నిమిరినపుడు నావళ్లు పులకరించింది, బాగా దగ్గరకు తీసుకున్నారు. వారిని అమృతహస్తాలు

బస్సులో ప్రయాణంచేస్తుంటే ఆయన నాబుజం నిమిరినట్టేఉంది. పక్కన కునుకుతీస్తున్న మీసాలమనిషి బస్సు కుదుపుకు నాబుజంమీద పడ్డాడు,

స్వంత వూరు వదలి చాలా సంవత్సరాలయింది. ఇటీవల ఎప్పుడూ వెళ్ళలేదు. జానకి రామయ్యగారికి కొంచెం సుస్తీగా ఉందని నన్ను ప్రత్యేకం ఒకసారి వచ్చి చూసి వెళ్లమనీ ఆయన

(మిగత 4వ పేజీలో)

నొప్పిని త్వరగా తొలగించడానికి మాత్రమే 'ఆస్ప్రో' మైక్రోఫైన్‌డ్ కాబడినది

క్రొత్త మైక్రోఫైన్‌డ్ 'ఆస్ప్రో' ఈ విధంగా పనిచేస్తుంది.



బిళ్ళలోని అణువు ఎంత పెద్దదిగా వుంటే అంత నెమ్మదిగాను అది ఇముడుతుంది- అందువల్ల మీకు, నొప్పి తగ్గడానికి చాలాసేపు ఆగాలి.

ఇది మైక్రోఫైన్‌డ్ చెయ్యబడుట వలన, ప్రతి, క్రొత్త మైక్రోఫైన్‌డ్ 'ఆస్ప్రో' బిళ్ళలోను ఇంచుమించు 16 కోట్లు అతి సూక్ష్మమైన అణువులు వుంటాయి. ఇందువలన, అది అతిత్వరగా ఇమిడి, అతి శీఘ్రంగా నివారణ నిచ్చును.

మీకు కోసం క్రొత్త మైక్రోఫైన్‌డ్ 'ఆస్ప్రో'ను వాడండి: నొప్పి • తల నొప్పి • ఒళ్ళు నొప్పి • పళ్ల • జ్వరముతో కూడిన జలుబు • కీళ్ళ నొప్పి • గొంతుక నొప్పి • నంజు పోటు.

క్రొత్త మైక్రోఫైన్‌డ్ 'ఆస్ప్రో' నొప్పిని నివారించుటకు, ఇప్పుడు మీకు లభించే వాటిలో అతి ఆధునికమైన సాధనము.



పెద్దవారికి: రెండు బిళ్ళలు. అవసరమైతే మళ్ళీ వేసుకోండి.
పిల్లలకు: ఒక బిళ్ళ. తక్కువ బరువు గల పిల్లలకు సగభాగము వేసుకొనవలెను.

క్రొత్త మైక్రోఫైన్‌డ్ 'ఆస్ప్రో' అతి శీఘ్రంగా నొప్పిని తొలగించును

నికోలస్ తయారు

A.G. 22-3 TL

మాధుర్య జీవితానికి క్యాడ్‌బరీస్

మాధుర్యమైనవి మరియు ఆనందకరమైనవి.
క్యాడ్‌బరీస్ మిల్క్ చాకొలెట్ వలన గలిగే ఆనందాన్ని మీరు పొందగోరుతారు.
ఎందుచేతనంటే, మంచి రుచి. విశిష్టమైన రుచి.
అతి శుద్ధమైన పాల రుచి క్యాడ్‌బరీస్ కలిగియున్నది.
ఇప్పుడే ఒక చాకొలెట్‌ను రుచి చూడండి.
అది ఎంతో ఆనందాన్ని కలుగజేస్తుంది.

ప్రతి ఔన్సులో పాలు మిళ్కు గుణమున గలదనుట.

C 104 TL

ఈవారం గ్రహబలం

15-12-1968 నుండి 21-12-1968వరకు

రచన: ప్రొఫెసర్ మూర్తి, ఎం. ఏ. మేనేజింగ్ డైరెక్టర్
ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ(రిజిస్టర్డ్)చిక్కడపల్లి.
మెయిన్‌రోడ్ హైదరాబాద్-20

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1)

ఈవారపు ప్రథమార్థభాగంమాత్రమే మీకు అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయగలగుతుంది. ఈ సమయంలోమీరు తలపెట్టిన కార్యక్రమాలు కొన్ని అయినా విజయవంతం కాగల సావకాశం ఉంది. కాని ద్వితీయార్థంలో మీకు అనేక అటంకాలు ఏర్పడి మీ పనులను వాయిదా వేసుకొనగల అవసరం ఏర్పడవచ్చు. మీరీసమయంలో ఎవరితో పనిదమైన సంప్రదింపులు జరిపినాచాలా జాగ్రత్త వహించి యుండటమేఅవసరం మీఆరోగ్యం విషయంలో కూడా మీరు శ్రద్ధ వహించవలసియుంది. ఈవారపు ప్రథమార్థభాగంలో మీ కుటుంబవాతావరణ మీ మనస్సుకు శాంతినీయగలదిగానే ఉంటుంది. కాని ద్వితీయార్థంలో మీకుటుంబ మందలివ్యక్తులతోఅభిప్రాయ భేదాలు ఏర్పడటమూ, తత్కారణముగా మీలో కొంత ఆందోళన ఏర్పడటమూ తప్పనిసరి కావచ్చు. మీ ఆర్థిక పరిస్థితి మీకివారపు ప్రథమార్థంలో మాత్రమే సంతృప్తి నియగల్గుతుంది. ద్వితీయార్థంలో ఖర్చులు అధికంగావుండటమూ, సమయానికి డబ్బు అందకపోవటము మీకు కొంత యిబ్బందిని కల్గించవచ్చు. మీవృత్తి వ్యాపార ఉద్యోగాలలోఏవో చిక్కు పరిస్థితులు ఎదురౌతూనే ఉంటాయి. కోర్టుకు సంబంధించిన విషయాలూ, స్పెక్యులేషనూ ఈ వారంలో లాభదాయకం కాజాలవు మీరీ వారంలో ఏ ముఖ్య కార్యాలూ చేపట్టకుండా ఉండటమే మంచిది. ఒకవేళ తప్పని పరిస్థితిలో వాటిని ద్వితీయార్థంలో నిర్వహించ ప్రయత్నించండి. మీ ఆరోగ్యవిషయంలో కూడా తగుమాత్రం శ్రద్ధ అవసరం.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

మీ కుటుంబవాతావరణం ఈ వారంలో మీకు మనశ్శాంతినీ ఉత్సాహాన్నీ అందజేయగలదిగానే ఉంటుందని చెప్పవచ్చు. మీ బంధుమిత్రులూ, మీ కుటుంబ మందలి వ్యక్తులూ మీతో అన్ని విధాలుగానూ సహకరించగలుగుతారు. మీరీ వారాంతంలో చేసే ప్రయాణాలు మాత్రం లాభదాయకం కాగల్గుతాయి. అలాగే మీరీ వారంలో ఏ ముఖ్యకార్యకలాపాలు తలపెట్టుకున్నా వాటిని ఈ వారాంతంలో నిర్వహించ ప్రయత్నించటం మంచిది. మీకీ వారంలో ఉన్నతస్థాయిగల వ్యక్తుల పరిచయం లభించటమేకాక వారివల్ల ఏదో రీతిగా లబహుమానాలు పొందే వీలు కూడా ఉన్నది. మీ ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. ఈ వారపు ప్రథమార్థభాగంలో మీరు తప్పక మీ చేతికి అందుతుందని ఎదురు చూచిన డబ్బు సకాలంలో లభించకపోవచ్చు. కాని ధనాభావ కారణంగా మీ కార్యక్రమాలు నిలుపుదల చేయవలసిన అవసరం మాత్రం కలుగదు. మీ వృత్తివ్యాపార ఉద్యోగాలు త్వరితగతిని అభివృద్ధిని సాధించగల్గుతాయి. కోర్టుకు సంబంధించిన విషయాలలోనూ, స్పెక్యులేషన్‌లోనూ తగు మాత్రం జాగ్రత్త అవసరం.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1)

మీఆర్థిక పరిస్థితి ఈవారంలో సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగలుతుంది. ఈవారపు ప్రథమార్థభాగంలో మాత్రమే మీచేతికిడబ్బు అందగలసావకాశం ఉంది. ద్వితీయార్థంలో తలపని తలంపుగా అధికమైన మొత్తాలలో మీరు ఖర్చుచేయవలసి యుండటమూ, సరిగా సమయానికిడబ్బుఅందకయివ్వంది పడటమూ సూచింపబడుతున్నాయి మీవృత్తి వ్యాపార ఉద్యోగాలలో సామాన్యమైన అభివృద్ధి మాత్రమే సాధింపబడగల్గుతుంది కోర్టుకు సంబంధించిన విషయాలలోనూ, స్పెక్యులేషన్‌లోనూ జాగ్రత్త అవసరం, మీరీ వారపు ప్రథమార్థభాగ లో తలపెట్టిన కార్యక్రమాలు కొన్నిఅయినా విజయవంతం కాగల సావకాశం ఉంది, ద్వితీయార్థంలో మాత్రం ఏవో ఆటంకాలు ఏర్పడటమూ మీ రు మీ కార్యక్రమాలను తాత్కాలికంగా రద్దు చేసుకొనటమూజరుగవచ్చు. మీఆరోగ్యం,సంతృప్తికరంగానే ఉంటుంది. ఈవారపుప్రథమార్థంలో మాత్రమే మీకుటుంబవాతావరణం మీకు మనశ్శాంతినీ ఉత్సాహాన్నీ అందజేయగల్గుతుంది. మిగిలినదినాలలో మీరు మీపిల్లల ఆరోగ్యం విషయంలో తగు శ్రద్ధ చూపడం అవసరం

కన్య

(ఉత్తర 2,3,4, హస్త చిత్త 1,2,)

మీరీ వారంలో ఏ ముఖ్య కార్యకలాపాలు తలపెట్టుకున్నా వాటిని వారమధ్యంలో నిర్వహించ ప్రయత్నించటం మంచిది. ఈ సమయంలో మీకు అన్ని విధాలా అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుంది. మిగిలిన దినాలు కూడా మీకు వ్యతిరేక ఫలితాలనీయవు. కాని మీరు ప్రత్యేకించి సాధించేదేమీ లేకపోవచ్చు. మీ ఆరోగ్యం చాలా సంతృప్తికరంగా ఉంది. మీకు అన్ని విధాలైన సుఖభోగాలనూ అందజేయగల్గుతుంది. ఈ వారపు ఆదివారాలలో ఆకస్మికంగా డబ్బు ఖర్చు చేయవలసి యున్నప్పటికీ వార మధ్యంలో మీకు మంచి ధనలాభం సూచింపబడుతుండుట చేత మీ కే మీ యిబ్బంది అనిపించదు. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు అభివృద్ధికరంగానే సాగిపోతాయి. కోర్టుకు సంబంధించిన విషయాలు, స్పెక్యులేషనూ విజయవంతము కాగల్గుతాయని చెప్పవచ్చు. మీ కుటుంబ వాతావరణం ఈ వారంలో మీ కెంతో ఆనందోత్సాహాలను అందజేయ గల్గుతుంది. మీ గృహంలోని మీ బంధుమిత్రుల గృహాలలోగాని ఏవైనా శుభకార్యాలు జరిగటమూమీర వాటిలో ఎంతో ఆసక్తితో పాల్గొని ఆనందించటమూ సూచింపబడుతున్నాయి. మీరీ వారాంతంలో మీ బంధు మిత్రులతో కలసి ఏ దగ్గరప్రదేశానికైనా విహార యాత్ర గా వెళ్ళటం జరుగవచ్చు.

తుల

(చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

ఈ వారంలో మీరు మీకు సంబంధించిన అన్ని రంగాలలోనూ అభివృద్ధిని సాధిస్తూ ముందుకు పోగల్గుతారని చెప్పటంలో అతిశయోక్తి మాత్రమూ సందేహం లేదు. మీకీ వారంలో ఉన్నతస్థాయిగల వ్యక్తులతో పరిచయం కావటమూ వారు మీకు అనేక విధాలుగా సహకరించే వీలుండటమూ సూచింపబడుతున్నాయి. మీరీ వారంలో చేసే ప్రయాణాలు లాభకరమూ, ఆనందదాయకమూ కాగల్గుతాయని చెప్పవచ్చు. మీ ఆర్థిక పరిస్థితి యిదివరలో కంటె యిప్పుడు ఎంతో మెరుగుకాగల్గుతుంది. ఈ వారమంతా మీ చేతికి ఏదో రీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది. ఖర్చులు కూడా అంత ఎక్కువగా లేక పోవటంవల్ల మీరీ వారాంతానికి తగినంత ఎక్కువ మొత్తాన్నే నిలువ చేసుకొనగల్గుతానని చెప్పగలవీలున్నది. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో విశేషమైన అభివృద్ధి సాధింపబడగల్గుతుంది. కోర్టుకు సంబంధించిన విషయాలూ, స్పెక్యులేషనూ విజయవంతమే కాగల్గుతాయి. మీ కుటుంబ వాతావరణం ఈ వారమంతా మీకు ఆనందోత్సాహాలను అందజేయగలదిగానే ఉంటుంది. మీ బంధుమిత్రులూ, మీ కుటుంబమందలి వ్యక్తులూ మీకు అన్ని విధాలా తమ సహకారాన్ని అందజేస్తారని చెప్పటంలో సందేహం లేదు.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

మీరుమీఆర్థికస్థితినిగూర్చితీవ్రంగా ఈవారంలో ఏమాత్రమూ చింతించవలసిన పనిలేదు. ఈ వారమధ్యంలో మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందగల్గుతుంది. పరిశోధనలవల్ల మీ శరీరానికి హానికలుగకుండా జాగ్రత్తపడటంకూడా అవసరం కావచ్చు.

మిథునం

మృగశిర 3,4, ఆర్ద్ర) పునర్వసు 1,2,3

ఈ వారారంభంలో పిల్లల ఆరోగ్యంలో లోపం కలగటమూ, మీరా విషయంలో కొంత ఆందోళన చెందటమూ సూచింపబడుతున్నాయి. మిగిలిన దినాలలో కూడా మీరు విశ్రాంతి లేకుండా పనిచేయవలసి యుండటమూ గృహవిషయాలలో తనంత శ్రద్ధ చూపలేకపోవటమూ, ఉద్యోగా మీ కుటుంబమందలి వ్యక్తుల మనస్సులలో కొంత అసంతృప్తినికల్గించటమూ జరుగవచ్చు. వారాంతంలో మాత్రం మీకు పశ్చిమ దిశ నుండి ఏవైనా శుభవార్త లందగల వీలున్నది. ఈ వారపు ప్రథమార్థ భాగంలో మీరు యితరులకు బాకీలు చెల్లించవలసి యుండటమూ సమయానికి మీ చేతికి డబ్బు అందకపోవటమూ మీ మనస్సులో ఆందోళన కల్గిస్తాయి. వారమధ్యం నుండిమాత్రం మీ ఆర్థిక పరిస్థితి కొంతమెరుగు కాగల సావకాశం ఉంది. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో ఏవో చిక్కు పరిస్థితులు ఎదురౌతూనే ఉంటాయి. కోర్టుకు సంబంధించిన విషయాలూ,స్పెక్యులేషనూ ఈ వారంలో లాభదాయకం కాజాలవు మీరీ వారంలో ఏ ముఖ్య కార్యాలూ చేపట్టకుండా ఉండటమే మంచిది. ఒకవేళ తప్పని పరిస్థితిలో వాటిని ద్వితీయార్థంలో నిర్వహించ ప్రయత్నించండి. మీ ఆరోగ్యవిషయంలో కూడా తగుమాత్రం శ్రద్ధ అవసరం.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

మీ కుటుంబవాతావరణం ఈ వారంలో మీకు మనశ్శాంతినీ ఉత్సాహాన్నీ అందజేయగలదిగానే ఉంటుందని చెప్పవచ్చు. మీ బంధుమిత్రులూ, మీ కుటుంబ మందలి వ్యక్తులూ మీతో అన్ని విధాలుగానూ సహకరించగలుగుతారు. మీరీ వారాంతంలో చేసే ప్రయాణాలు మాత్రం లాభదాయకం కాగల్గుతాయి. అలాగే మీరీ వారంలో ఏ ముఖ్యకార్యకలాపాలు తలపెట్టుకున్నా వాటిని ఈ వారాంతంలో నిర్వహించ ప్రయత్నించటం మంచిది. మీకీ వారంలో ఉన్నతస్థాయిగల వ్యక్తుల పరిచయం లభించటమేకాక వారివల్ల ఏదో రీతిగా బహుమానాలు పొందే వీలు కూడా ఉన్నది. మీ ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. ఈ వారపు ప్రథమార్థ భాగంలో మీరు తప్పక మీ చేతికి అందుతుందని ఎదురు చూచిన డబ్బు సకాలంలో లభించకపోవచ్చు. కాని ధనాభావ కారణంగా మీ కార్యక్రమాలు నిలుపుదల చేయవలసిన అవసరం మాత్రం కలుగదు. మీ వృత్తివ్యాపార ఉద్యోగాలు త్వరితగతిని అభివృద్ధిని సాధించగల్గుతాయి. కోర్టుకు సంబంధించిన విషయాలలోనూ, స్పెక్యులేషన్‌లోనూ తగు మాత్రం జాగ్రత్త అవసరం.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1)

మీఆర్థిక పరిస్థితి ఈవారంలో సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగలుతుంది. ఈవారపు ప్రథమార్థ భ

ఆంధ్రభూమి వివిధ వ్యాసావళి
ఆదివారం 22-12-1968

కవితా స్వరూపము

—బి. వి. బి. రవి

(గతవారం తరువాయి)

కవితా లక్షణము

శాశ్వాత్మ నిరూపణ విషయమై అనేక సంప్రదాయములు నెలకొనినయట్లు కావ్యలక్షణమేమి? అను ప్రశ్నకు సమాధానముగ అనేక నిర్వచనములు లభ్యములగుచున్నవి. అందు ముఖ్యమైన ప్రాచ్యపాశ్చాత్య లక్షణములు దాహరింతుము.

"దోషరహితమును గుణసహితమైన అనలంకృత లేదా అలంకృత శబ్దార్థ రచనమే కావ్యము.—మమ్మటుడు

రసాత్మకమైనవాక్యమే కావ్యము"
—విశ్వనాథుడు.

రమణీయార్థ ప్రతిపాదకమైన శబ్దమే కావ్యము"—జగన్నాథుడు.

మానవ జీవితమును విమర్శించునది కవిత"—మైత్యూ ఆర్నాల్డు.

శాంతి సమయములందు స్వరింపబడు ఉత్కృష్ట భావముల సమాహారమే కవిత"—వర్డ్స్‌వర్త్.

విశిష్ట పదముల విశిష్టక్రమ విధానము కవిత"—కాల్‌రిడ్జ్

సంగీతమయమైన భావము కవిత"
—కార్‌లాయల్.

బుద్ధి ద్వారా కల్పింపబడిన సత్యాందముల సమ్మిళితమగు కవిత"
—జాన్సన్

పై నిర్వచనములన్ని కవితాస్వరూపమును వెల్లడించుటలో మహత్తరమగునటలో పరిపూర్ణమగు లేదు, అయినను ఇవి కవితా లక్షణ చర్చయందు ప్రాధాన్యము వహించుచున్నవి. కావున ఇవి అన్నియు కొంతవరకు రెండవ భాగమైన కళాత్మకతకు సంబంధించినవి. అదియు ఈ పై నిర్వచనములన్నియు స్థూలదృష్టిచే మరియు కావ్యదృష్టిచే గ్రహింపబడినవి. అందుచేత అవి సమగ్రముగా కవితా లక్షణములను నిర్వచించలేవు. ముఖ్యముగా కవిత రెండు లక్షణములుగల్గియున్నది. ఒకటి కవిత మన భావమును, ఉత్తేజింపజేసి రసానుభూతిని గల్గించును. రెండు అది పద్యబద్ధము లేదా ఛందోబద్ధము ఇట్లు భావోద్దీపనము మరియు ఛందోబద్ధము ఈ రెండు లక్షణములు కవితకు అనివార్యములు. ఇందు ఏటక్కటి లోపించినను కవితకు హాని చేకూరును. ఈ రెండు లక్షణములను దృష్టియందుంచుకొని కవితనిట్లు నిర్వచింపవచ్చును. ఛందోబద్ధమైన భావోద్దీపన శక్తియే కవిత."

కవితా తత్త్వములు

కవితా తత్త్వములనగా కవితా నిర్మాణమునకు వలయు మూలభూతమైన ఆధారములని తాత్పర్యము. ఏయే విషయముల సాధారముగాగొని కవితా నిర్మాణము గావించబడునో ఆయా విషయములు కవితా తత్త్వములై వెలయుచుండును కవితా లక్షణములు ముఖ్యముగా భావోద్దీపనము మరియు ఛందోబద్ధతయని తెలిసికొంటిమి. ఈ లక్షణములను అనుసరించియే తత్త్వములు నిర్ణయింపవలసియుండును. భావములను దీపింపజేయుటకు కవితయందు వివిధములైన భావములు పోషింపబడవలయును. భావహీనమైన కవిత వల్ల హృదయము ద్రవించదు. రసానుభూతి కలుగనేరదు రసానుభూతి భావముల వల్ల కలుగుచున్నది. రసానుభూతి కవిత యొక్క పరమలక్ష్యము. కావున భావము కవితకు అనివార్యమైనతత్త్వముగా వెలయుచున్నది. ఇక రెండవ లక్షణము ఛందోబద్ధము కవితా రచనకు సంబంధించియున్నది. ఇది కవిత యొక్క రెండవ తత్త్వముగా గ్రహింపవలయును ఈ భావ, రచనా తత్త్వములు నేత్రముగా భావతత్త్వములని వ్యవహరింతురు. ఇట్టిరూపములతో నేఆయా తత్త్వ విషయములు ఇచట వివరింపబడును.

భావ తత్త్వము

మనోవికారమే భావము. ఇవి స్థాయి భావములని, సంచారి భావములని రెండు విధములు. అంగ్లములో వీనిని క్రమముగా సెంటిమేంట్, ఎమోషన్ అని వ్యవహరింతురు. దీర్ఘకాలము వరకు నిలిచియుండునది స్థాయి భావ కవుల పాండిత్య ప్రకర్షకు ఈ కళా కృతులు, మరియు పాఠకులకు లభించు ప్రత్యేక ప్రభావము కలిగించు భావ పాఠకులకు ఉదాత్త మనోభావములు, మానవుని హృదయమందు సామాజికులు; అలంకారములు ప్రయోగించి పదగుంఫనముచే ఈ కవితా శరీరమును రమ్యముగా పరమపావనిగా దిద్దుకొందురు. మానవ భావములు కవితా రూపము సంతరించుకొని వన్నెకెక్కి వానిట్లుటకు ఈ కళావైభవమే ముఖ్య కారణము. కావున కవితా శరీరమును తీర్చి దిద్దుకొనుటకు ప్రతి కవి యొక్క ప్రథమ కర్తవ్యము. కాని దానిని వికృత మొనరింపబూనుకొనుట ప్రాచీన వైభవమును కించపరిచినట్లే అగును. ఈ కళా తత్త్వమందలి అభిరుచిచేత శైథిల్యాలంకారాదుల నుపయోగించి ఇదియే ఉత్తమ కవితయనిభావించుట కూడా కవితా తత్త్వమును పరిగా గుర్తించకపోవుట వంటిదే. ఈ కళాతత్త్వమే కవితకు పరమావధి గానేరదు. శరీరము లేనిదే ఆత్మనివాసము అసంభవమను వాదము సరియైనదే కాని మోహన మూర్తియే సంపూర్ణ వ్యక్తిగాజాలదు, అందు ఆత్మ నివాసము అనివార్యము. ఆత్మ అస్తిత్వము విశాల శరీరమందు కూడాభావింపబడుచున్నట్లే ఉత్కృష్ట భావములు సాధారణ శైలిలో కవితా రూపము దాల్చవచ్చును. కేవలము భావహీనమైన అలంకారాది శోభాహేతువులే కవితగా రాణించలేవు. ఉత్కృష్టమైన భావకళాతత్త్వముల సమ్మేళనమందే ఉత్తమ కవిత నివాసమేర్పరుచుకొనును.

ఉత్తమ కవిత విశ్వశ్రేయస్కుడు దోహదకారి యగును. సంసార సాగరమందు దిక్కు తెలియక బాల్గాడుచున్న అనాథ ప్రాణికోటికి మర్యాదాపురుషోత్తములైన శ్రీరామచంద్రమూర్తిని ప్రసాదించి మానవాళి మాంసములను రమింపజేసిన ప్రప్రథమమున లోకోత్తర కీర్తి నార్జించుకొన్న మనత ఒక్క కవితకే దక్కినది. యుగ పరిస్థితులను సంభావ్యశక్తులను గుర్తించి కవిత తదనురూప ధర్మము భజించి జ్ఞానప్రకాశమును చూపించుచునే యున్నది. అందువల్ల కవిత శాశ్వతమై తన యశస్సుంధికలను విధ్వమందు నింపుకొన్నది. సుప్రసిద్ధవేత్తయగు సుకరాత్ కవికను దైవ సందేశముగా నిర్వచించినాడు, భగవంతుడు మనతో సంభాషింపదలచినపుడు తన దివ్యసందేశమును కవుల వాక్కులద్వారా పంపుచుండునని అతని భావము. కావున కవియందుద్భవించిన సమాజోద్రేకములే దైవ సందేశమని నిస్సందేహముగ చెప్పవచ్చును. ఇట్టి దివ్యసందేశముసాగునదే ఉత్తమకవిత. ఈ వివరణమే కవిత యొక్క సమగ్ర రూప వివేచనము గానేరదు. కవిత యననేమి? దాని సంపూర్ణ కళావైభవమును గ్రహించుటకు మానవునియందు నిరంతరాభ్యాస దీక్షతోపాటు అపూర్వ సాహసము ఎంతో అవసరము.

సారాంశమేమనగా భావముల నుత్తేజింపచేయునది కవిత. ఇట్టి ఉమత అన్య సాహిత్య ప్రక్రియలయందుగానరాదు. ఆధునికయుగమందు మానవునిలో నెలకొన్న అత్యధిక బౌద్ధిక విశ్వాసమువల్ల కళాభిజ్ఞత, రసజ్ఞత లోపించుచున్నది. ఫలితముగ కవిత ఛందోబంధము నుండి ముక్తినొంది స్వేచ్ఛావిహార మొనర్చుచున్నదని, తత్పరిణామముగ కవితా మాహాత్మ్యము, కావ్య ప్రాధాన్యత తగ్గిపోవుచున్నదని కొందరి భావము. కాని ఈ మతము భ్రాంతిమూలకము. శుష్కము, నీరసమునైన వాతావరణములో పీడింపబడు భావి ప్రజానీకమునకు ఈ కవితా ఉపనము చల్లని నీడనిచ్చి, సేద తీర్చి విశ్రాంతి చేకూర్చుననుటలో సందేహము లేదు. నాగరికత హెచ్చినకొలది కవితా వ్యాపారము అభివృద్ధి చెందుచుండునే గాని తగ్గిపోవునసుట నిరాధారము. మానవ మనోవ్యత్తులపై ఆవరింపబడు నూతన నాగరికత యవనికలను తొలగించి రసానందము చేకూర్చు బాధ్యత కవులపై నున్నదనుమాట మరచిపోరాదు ఉత్తరోత్తర కవికార్యము కఠినతరమగు చాల్చునసుట నిజము. అంతమాత్రమున వెరచి వెనుకకు మరలిపోరాదు. కవితా మాహాత్మ్యము తగ్గినదని పెదవి విరవరాదు, ఇది కవుల లక్షణము గానేరదు, ఋషికులుల్యులైన కవులనే తీర్చిదిద్దలేదన మనోరమ కవితా రూపము వికృతముగాకుండ విశ్రాంతిత సంపత్తివలె కాపాడు కొనుట ఆధునిక కవుల ధర్మము.కవులన సామాన్య మానవులుగారు. వారు ప్రజాపతి వంటివారు.

అపారే కావ్యసంసారే కవిరేవ
ప్రజాపతిః।
యథాస్మై రోచతే విశ్వం తథేదం
పరివర్తతే॥

(అయిపోయింది)

గణితశాస్త్ర శేముషీ ధురంధరుడు

రామానుజం

(గతవారం తరువాయి)

సమాజంలోని వివిధవ్యక్తుల జీవిత సరళిని పరిశీలిస్తుంటే ఒకవిషయం మనకు స్పష్టమౌతోంది. సమాజంలో వ్యక్తులు రెండు ముఖ్యమైన తెగలుగా కనిపిస్తారు, అందులో మొదటితెగవారు ఈ భూమిమీద పడినందుకు యేదో పనిచేసి కాలంతీరగానే వెళ్ళిపోతారు. కాని రెండవతెగవారు అలాకాదు. వారి జీవితకార్యక్రమాలపాన్ని పరిశీలిస్తుంటే — వారు యేదోఒక నిర్దిష్టమైన మహాత్కార్యం చేసి పోవడానికే యీభూమి మీదకువచ్చారా అనిపిస్తుంది వీరికే కారణజన్ములంటారు. ఈ కోవకుచెందిన 20 వ శతాబ్ది వ్యక్తులలో శ్రీనివాస రామానుజం ఒకరు.

రామానుజం క్రీ.శ. 1887 వ సంవత్సరము డిసెంబర్ నెల 22 వ తేదీన తమిళదేశంలోని "ఈరోడ్" అను గ్రామములో జనన మొందెను. ఈయని తండ్రిగారితాతలు బట్టలవర్తకులయ్యున్నప్పటికి వారి కుటుంబము గురువుస్థానమునందు గౌరవముగా కాలము గడుపుకొనెడివారు. మొదటినుంచి వీరిది చాలా పేదకుటుంబము. రామానుజం గణితశాస్త్రమును అఖండ ప్రతిభాశాలి. ఇంతటి విద్యార్థి ఈయనదృష్టిపథమునకు మేధావంతుడ యియ్యలాగునకి సంక్షిప్తమగుచు వెలియును. ఇది మంత్రపారంపర్యమైనదిగా బాడు. ఎవరూ అది పూర్వజన్మ సంస్కారము అయిపుండవచ్చు. యీతని శాస్త్రప్రావీణ్యత మిమానుషమయినది. అసాధారణమైనబుద్ధి వైభవముతో నిజ్ఞానశక్తి యొక్కసామాన్యసంకేతమున సుప్రసిద్ధ స్థితి విశ్వాస దీపపుకాంతిలో ప్రపంచమును ప్రజ్ఞాశీలముగా చేసిన రామానుజం జననము కళ విచిత్రమైనది.

ప్రతిభ యమితముగ సంతర్గుంఠమైయుండునందురు. రామానుజం విషయమున ఇది మిక్కిలి సత్యము.

ఆంగ్లపాఠశాలలో అనుసరింపబడు రామానుజం గణితశాస్త్రమునందిళియరు రూపొందించుచుండేవాడు. ఈమాతము కాక యీతడుంటలి గణితశాస్త్రజ్ఞుడు అగునని ఎవరనుకొనగలరు? ఒకనాడొక స్నేహితుడాతనకి లోనిపండితుడుప్రాసిన ట్రిగ్‌నామెట్రీ గ్రంథము కొనుగెను. ఆతని యుపాధ్యాయులకేయాశ్చర్యము గలుగునట్లుగా నాతడు మరునటిదినము నుండియే యందలి లెక్కలను స్వతంత్రముగా జేయమొదలిడెను. తరువాత రామానుజము ప్రొఫెసర్ కార్ పండితునికుద్గణితసారసంగ్రహము గ్రంథము నెరపు తెచ్చుకొని యందలి ప్రశ్నలను మైమరచి సూక్ష్మీకరింప మొదలిడెను ఆ నూతన ప్రపంచమునకతనికామార్గము లన్నియు దడువటలేవు అలవ్యముగా తుద్దు మార్గములనిపించెను. అతడు నిద్రలో గూడ నాలెక్కల పరిష్కారములనే యోహించియిలువరించెడివాడు.రామానుజమొక పూర్వాచార పరాయణుడు ప్రాచీనసంప్రదాయములందును నతనికి విశ్వాసము మెండు. నిద్రలోతన యిష్టదేవతయైన "నామగిరీశ్వరి"వచ్చి తన్నా వేళ నిదర్శనలను, నామెయేతనగణిత శాస్త్ర పాఠమున కనిపెనతమనియు నాతని కలలలోగాంచెనువాడు. ఒక్క గణిత శాస్త్ర గ్రంథముండిరచాలును.సర్వము మరచి యోగముద్ర వహించి లెక్కలు చేసికొనుటకు కాలము పుచ్చును.

రామానుజం విద్యార్థి దశలోనే ఎన్నో పరిశోధనలు చేస్తుండేవాడు. ఎన్నో విషయాలను కనిపెడుతూ వుండేవాడు. ఇలా కనిపెట్టిన వాటిలో అంతకుముందే కనుగొన్న విషయాలు కూడా వుండేవి. కాని ఈ విషయం తెలియకుండానే రామానుజం కనిపెడుతూ వుండేవాడు. ఒకసారి తాను కనిపెట్టిన విషయం అంత ఒక శతాబ్దం ముందే యూలర్ అనుగణిత శాస్త్రజ్ఞుడు కనిపెట్టాడని తెలుసుకొని చాలా నిరుత్సాహపడ్డాడట.

రామానుజం పదహారవ యేట ఎలక్ట్రిక్ పరికరములో మంచి మార్కులతో ప్యాసయి-ఇంగ్లీషులోను-గణితములోను మంచి మార్కులతో ప్యాసయిన విద్యార్థికి యిచ్చే సుబ్రహ్మణ్యం స్కాలర్‌షిప్, సంపాదించి కుంభకోణములోని గవర్నమెంటు కాలేజీలో ఎఫ్. ఎ.లో చేరాడు. చేరాడేగాని యితర పాఠాల్ని చదివేవాడు కాడు. ఎప్పుడూ లెక్కలతోనే కూర్చునేవాడు ఎప్పుడూ యేవో క్రొత్త పద్ధతులను కనిపెడుతూనే వుండేవాడు. తన యావత్ శక్తులాన్ని గణితశాస్త్ర పరిశోధనకే వినియోగించడంతోఎఫ్. ఎ.జానియర్ క్లాసులోనే తప్పిపోయాడు. స్కాలర్‌షిప్పు రద్దయింది. తుదకు రామానుజాన్ని యెరుగున్న పెద్దలు సిఫారసుతో మద్రాసుపోర్టు ట్రస్టు ఆఫీసులో నెలకు 25 రూపాయల జీతంమీద గుమాస్తా ఉద్యోగం దొరికింది. అప్పటికి రామానుజానికి 25 యేండ్లు గుమాస్తాగా పని చేస్తూకూడా తన పరిశోధనలను వదలలేదు. "ఇండియన్ మాథమాటికల్ సొసైటీ" వారి పత్రికలో తన పరిశోధనలను ప్రకటించడం మొదలు పెట్టాడు. అచేసమయంలో తానుచేసిన పరిశోధనను కేంబ్రిడ్జిలోని ట్రినిటి కాలేజిలోనున్న ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు ప్రొఫెసర్ హార్డికి సంపుటల రూపంగా రామానుజం హార్డికి పంపుట కొంచదు. రామానుజానికి సలహా యిచ్చారు. అంతకుముందే హార్డీ ప్రకటించిన ఒకసిద్ధాంతంలో దొర్లిన తప్పును రామానుజం పసిగట్టడం జరిగింది. ఆ విషయాన్ని ఉదహరిస్తూ తనపరిశోధనలను కొన్నింటిని జతచేసి హార్డికి తొలి సారిగా లేఖవ్రాశాడు. ఈ లేఖలో రామానుజం జీవితమే మారిపోయింది. ఉత్తరాన్ని చూచుకొని హార్డి "ఎవరీ రామానుజం"ఒ అంటూ చాలా ఆశ్చర్యపడ్డాడు. వెంటనే కేంబ్రిడ్జికి బయలుదేరవలసిందిగా రామానుజాన్ని ఆహ్వానించాడు. రామానుజం దానికి అంగీకరించాడు, కాని అతనితల్లి సముద్రయానానికి మొదట్లో ఒప్పుకోలేదు అప్పుడు అల్లుళ్ళే ఆ కుటుంబానికి పెద్దలు అవటంతో నున్న నాట్టం కాలక్షేపం - తన కాలాన్ని పూర్తిగా శాస్త్రపరిశోధనకే వినియోగించడానికి అనుగుణంగా-రామానుజానికి స్కాలర్‌షిప్ యీయవలసిందిగా మద్రాసు యూనివర్శిటీ వారు 75రూపాయలు చొప్పున రెండు సంవత్సరాలపాటు స్కాలర్‌షిప్ ని

(మిగతా 8వ పేజీలో)

నిధి

—వెంచేశా

చిమ్మింది, ఆ దృశ్యం ఇప్పటికీ కళ్ళకు కట్టినట్లుగా ఉంది.

హైస్కూల్ ఆవరణలో బోలెడు చింతచెట్లూ అవీ ఉండేవి. పెద్దమర్రి చెట్టు కూడా. ఆ మర్రి చెట్టుకు ఎన్నో ఊడలు. ప్రయివేట్ క్లాసు పెడ్తే మా సైన్సు మాస్టారు ఆ మర్రి చెట్టు నీడన అందర్నీ కింద కూర్చోమని చెప్పేవారు. మొదటి పాఠం చిక్కుడు గింజ మొలకను గురించి చెప్పేరు. ఆ మర్రి చెట్టును చూస్తే నాకు సైన్సుపాఠాలు జ్ఞాపకం వచ్చేయి. ఇప్పుడు ఆ మర్రి చెట్టుకు ఇంకా ఊడలు దిగివై...ఆ చెట్టు క్రింద కాసేపు కూర్చున్నాను. ప్రశాంతంగా ఉంది. అచ్చలదనం ఊటి వెళ్ళినారాదు. చింతచెట్లను చింత కాయలకోసం రాళ్ళతో కొట్టేవాళ్ళం. చింతకాయలు తింటూ...ఒక్కొక్కప్పుడు దగ్గరగా ఉంటే ఎగిరి...లేక పోతే ఒకమీద ఒకరు నిల్చుని చిగురు కోసి...చప్పరిస్తూ లొట్టలు వేసే వాళ్ళం...ఆ రోజుల్లో చింత కాట్ల మీద దయ్యాలు ఉండేవని అనేవాళ్ళు... రాత్రిపూట హైస్కూలు వైపువెళ్లడమంటే భయం. లంబాడీ దయ్యం ఉందని అనేవాళ్ళు...

హైస్కూలు నుండి తిరిగివస్తున్నాను నీళ్ళపిసాళాలు కుంటూ చలమయ్య కన్పించేడు చలమయ్య వృద్ధాప్యంవల్ల వంగిపోయి శరీరాకారంలో ఉన్నాడు. మా ఊరికి నీటి ఎద్దటి బాగావుండేది. మంచినీరు బిందె ఆనా చొప్పున ఉండేది తాతిశాఖీసు ఎదురుగా మంచినీళ్ళ బావి ఉండేది. ఆ బావిలోంచి మంచి నీళ్ళు బిందెలతో మోసి రెండు మూడు వీధులవాళ్ళకు ధ్లప్పయి చేసేవాడు. మంచినీళ్ళ చలమయ్య అంటుండేవాళ్లు అందరూ అతన్ని. నన్నుచూడగానే అతనికి ప్రాణం లేచివచ్చింది. బాబు గారూ...ఎన్నాళ్ళకు...ఎన్నాళ్ళకు... బొత్తిగా మన ఊరే మర్చి పోయిన నారు. పిల్లలెంత మంది...ఎక్కడఉంటు న్నారు. అమ్మగారు బాగున్నారా... మొదలైన కుశల ప్రశ్నలు వేశాడు. ఏం చలమయ్య...ఇన్నాళ్ళుపోయినా ఈ నీళ్ళు మోసే వృత్తిపోలేదు... దేహం ఎంతమారి పోతున్నది...మరి నీవో...అన్నాను. నన్నిలాగే ఉండనివ్వండి బాబూ...అన్నాడు. నేను బాగా పెరిగేనని పెద్దవాణ్ణయానని మురిసి పోయేడు.

దేవునిదయవల్ల మీరి స్థితికివచ్చారు. మిమ్మల్ని చూసుకునేందుకు మీ నాయనగారికి అదృష్టంలేదు...ఆయన ధర్మాత్ముడు. అలాంటి బాబు ఇప్పుడు ఎక్కడ ఉన్నారు. బాబూ.. కాలం మారింది. మహాదొడ్డ మనిషి. ఆయన ఎదుట నిలబడే ధైర్యం ఎవరికి నా ఉందీ...అన్నాడు... సంతులుగారంటే ఈ ఊరికి సింహం కాదుటండి... అన్నాడు...చలమయ్య దగ్గర సెలవు తీసుకుని నా పరిచితస్థలమైన చెరువు కట్టదగ్గర ఖాళీస్థలానికి వచ్చాను. అక్కడ నారయ్యపూరిపాక ఉండేది. కిటికీలుద్వార బంధాలూ చేసేవాడు. వడ్రంగి పనిలో నేర్పరి. మాకు బొంగరాలుచేసి ఇచ్చేవాడు. ఆ మైదానంలో ఎప్పుడైనా సర్కసు వచ్చినప్పుడు గంతులేస్తూ వెళ్ళేవాళ్ళం. నారయ్య లేదు. ఇప్పుడు అక్కడ అనూతనమైన నిర్మాణ వెలిసింది. రహితమహాల్. ఈ అప్పటి బాళ్యస్థలానికి కొంచెం దూరంలో రోడ్డు పక్కన చిన్న కొట్టం ఉండేది. అక్కడ చలిపేంద్రం. దానిన పోయే బాటసారులకు చల్లని మంచినీళ్ళు ఇచ్చే వాళ్ళు. అక్కడున్న పరంధామయ్య గారి నిత్రం కూడా లేదు. సిగరెట్టు పొగలూ,సోడాసుకాదాలూ...రెండు మంగలిపావులూ వెలిసినాయి. ఇక్కడ క్రాపులు అందంగా చేయబడును అన్న బోర్డు. బాగా మారిన మావూరిని గురించి తలపోస్తూ ఇంటికి చేరుకున్నాను. శర్మ ముఖకవళికలను బట్టి చూస్తే బాగర రామయ్యగారికి కొంచెం నెమ్మదించిచేమో అనిపించింది. తెలివి వచ్చినతరువాత నన్ను గురించి అడిగేరట...నేను వెళ్ళుదికా ఆయన గదిలోకి వెళ్ళేను...నన్ను చూడగానే ఆయన ముఖంలో చిరునవ్వుతొణికిసలాడింది.

చాలా సంతోషం...నాయనా... పెద్దవాడవై వృద్ధిలోకి వచ్చేవు...నేనాశించింది అదే... అని నన్ను దగ్గరకు తీసుకున్నారు. నేను చిన్నప్పుడు చాలా ముద్దుగా ఉండేవాణ్ణట. నన్ను ఎత్తుకుని ఎప్పుడూ బాగర రామయ్యగారు ఆడిస్తూ ఉండేవారట...నన్ను చూస్తే మా నాన్నగారిని చూసినట్లున్నదని అన్నారు. మా నాన్నగారు స్థిరంగా ఉన్నప్పుడు ఆయన వాగ్ధాటికి కోర్టువారు ఎలాముగ్ధులయి పోయిందీ. ఆయన చైర్మన్‌గా ఉన్నప్పుడు ఊరుని ఎలా పరిశోధ...ఎంతమంది బీదవాళ్ళకు సహాయం చేసేరో...సైమన్ కమిషన్ వచ్చినప్పుడు ఆయనిచ్చిన ఉపన్యాసానికి కొన్ని వేల మంది ప్రజలు ఎలా మంత్రముగ్ధులయారో ... ఎన్నినాటక సంస్థలను ఎంకరేజ్ చేసేరో...ఎంతమంది పండితులకు సన్మానం చేసేరో... ఈ వివరాలన్నీ చెప్పటం మొదలు పెట్టేరు. "మీకు నీరసం వస్తుంది ఎక్కువగా మాట్లాడకండి" అన్నాను. నెమ్మదిగా నిన్ను చూస్తుంటే నాకేం నీరసం లేదు...ఆయన మామూలు వ్యక్తి కాదు...పెద్ద సంస్థ. ఆయన అంతటి ప్రతిభకల వారిని చేయుడు చిన్నతనంలోనే దగ్గరకు తీసుకున్నాడు. అది మా దురదృష్టం...ఆదర్శా. అతివి మరెవ్వరికీరాదు...అని చెప్పుకుపోతున్నారు... నన్ను మరి కొంచెం దగ్గరకు జరగమన్నారు. వారంలో కనీసం నాలుగైదు రోజులైనా ప్రతిరోజూ ఒక విద్యార్థి ఆయన ఇంట్లో భోంచేసేవాడు. వాళ్ళను వారాలబ్బాయిలనేవారు. అలా కష్టపడి చదువుకుని పెద్దవాళ్ళయి వాళ్ళందరూ మంచి ఉద్యోగాలలో ఉన్నారు. ఒకనను ఎక్కడో కలెక్టరు చేసినట్లున్నాడు, వాళ్లు అనుక్షణమూ, మీ నాన్నగారిని తలుచుకోనిరోజు ఉండదు. అలాంటి వ్యక్తి ఆ మహానుభావుడ మీఇంట్లో అప్పుడు బోలెడు ఫర్నిచరుండేది.రంగూన్ టేక్,రోసివుడ్‌తో చేసినవి. ప్రత్యేకంగా మెడ్రాసు నుండి తెప్పించేరు. ఆరోజులలో...చాలా విలువైనవి. ఎన్నివున్నతాలు...మీ నాన్నగారు పోయినపుడు మీరు ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నారు. హనుమంతరావని మరొకడిదరు...ఖరీదుకు అవన్నీ తీసుకున్నారు. ముఖ్యంగా ఒక రివాల్వింగ్ చైర్ ఉండేది. అందులో కూచుని ఆయన అటూఇటూ తిరుగుతూవచ్చిన వాళ్ళతో మాట్లాడుతుంటే చూడముచ్చటగా ఉండేది...ఆయన ధోరణి ఇలాఉంది. ఎక్కువగా మాట్లాడకండి మీకు నీరసంవస్తుంది అన్నాను. మళ్ళా నెమ్మదిగా నామాటవినే ధోరణిలోలేదు ఎలాగైనా మీవస్తువులు మీరు తీసికోవాలోయ్...నాకప్పుడు తృప్తిగాఉంటుంది అన్నారు. నాకప్పటికి అర్థమయింది ఆయనలోని వేదన. మా నాన్నగారు జానకిరామయ్యగారికి అండగా ఉండి ఎన్నోవిధాల సహాయం చేశారు. మీ నాన్నగారుపూంచదగినవ్యక్తిఅన్నారు ఆయన...మీరు పూర్తిగావిశ్రాంతి తీసుకోండి...అని నేనూ, శర్మా బయటకి వచ్చేము...హనుమంతరావుగారి దగ్గర కొన్ని వస్తువులయిన్నాఅప్పటికి దొరుకుతాయి అనిపించింది.

భోజనాలయింతరువాత శర్మతో చెప్పి ఊళ్ళోకి బయలుదేశాను. హనుమంతరావు ఆఊళ్ళో ఆస్తిపరుడని పేరు హనుమంతరావు ఈమధ్యనే జబ్బుచేసి పోయినాడనికూడా చెప్పేరు జానకి రామయ్యగారు చెమ్మదిగా హనుమంతరావు ఇంటికివెళ్ళేను. హనుమంతరావు లేరు. నాకు తెలుసు. ఆయన కొడుకు చక్రవర్తి ఈజిచైర్‌లో పడుకుని స్పెన్సర్ చుట్ట కాలుస్తున్నాడు. నన్ను నేను పరిచయం చేసుకున్న తరువాత నెమ్మదిగాఅనలువిషయం బయటపెట్టేను ఎప్పటి మాట...ఎప్పటి ఖర్నిచరు మాయింట్లో లేదే...అని బుకాయించటం మొదలు పెట్టేడు. "అలా అనకండి మీరు కొన్న ధరకు రెట్టింపు ఇస్తాను...దయచేసి అవి నాకిప్పించండి. మా నాన్నగారి జ్ఞాపకార్థం ... నాదగ్గరుంచుకుంటాను అవెంతోవిలువైనవి నాకు...అన్నాడు

"ఏం విలువలండీ...మీరు చాలాపాత కాలం వాళ్ళలా ఉన్నారు..."

"అయితే అయిందిలేండి...అవి మీ దగ్గర లేకపోతే ఎక్కడ ఉన్నవో చెప్పండి..."

దీనికి జవాబులేదు. తటపటాయిస్తున్నాడు. "అవి ఎక్కడోఉన్నా మీకు

(మిగతా 4వ పేజీలో)

కాల్గేట్‌తో రోజంతా చెడ్డ శ్వాసను నిరోధించండి దంతక్షయాన్ని నివారించండి!

ఎందుచేతనంటే: కాల్గేట్ డెంటల్ క్రీమతో ఒక్కసారి తోమినంతనే 85% వరకు నోటి దుర్వాసనను మరియు దంతక్షయ కారకులైన సూక్ష్మ క్రిములు తొలిగిపోవును.

కాల్గేట్ 10 మందిలో 7 గురి చెడ్డ శ్వాసను వెంటనే అరికట్టినదని మరియు కాల్గేట్ పద్ధతిలో భోజనానంతరం పళ్లు తోముకొనుట వల్ల దంతశాస్త్ర చరిత్రలో మునుపు ఎన్నడూ ఎరుగనంత ఎక్కువ మందికి దంతక్షయమును నాగా అరికట్టిందని శాస్త్రపరీక్షలు నిరూపించాయి! కోల్గేట్‌లో మాత్రమే యీ గుణము ఉన్నది.

ఎంతో చక్కని ఏప్పరమెంటు రుచి కూడా — కాల్గేట్‌తో సక్రమంగా పళ్లు తోముకొనటం పిల్లలకు చాలా ఇష్టం.



మీకు పొడుగు కావాలంటే ఈ ప్రయోజనాన్నిచ్చే కాల్గేట్ టూత్ పౌడర్ వల్ల పొందండి... ఒకదన్నా నెలంతరదండి చెప్తుంది!

పరిశ్రమకు, కాలా శ్వాసకు, దవడ దంతాల కోసం... కనుచందంలోని ఏ ఒక్క ఇతరటూత్‌పేస్టు కన్నా కాల్గేట్‌నే ఎక్కువ మంది వాడుతున్నారు.

C.G.38 TL



దిట్టమైనది...
ఖచ్చితమైన-నిర్మాణము...
విశిష్టమైన రచన

హెర్క్యులిస్

మీ కొరకే నిర్మించబడింది



హెర్క్యులిస్
సైకిల్‌కంటే
జీవితకాలపు నేస్తము

హెర్క్యులిస్ 135 దేశాలలో ప్రసిద్ధిగా అభివర్ణించింది. భారతదేశంలో ఎక్కువగా అమ్ముడు పోయేదికూడా ప్రపంచంలో పెద్ద సైకిల్ తయారీదారుడైన ట్యూడర్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్, యు.కె వారి మూడవ సాంఘిక చిత్రాన్ని కొనుగోళ్ళాన్ని నివేదించింది సౌత్ ఆఫ్రికా పసిఫిక్‌లో అతి ఖర్చుతంగా పెట్రోల్ ఎంతో సైకిల్‌మీద పెట్టుకుంటే ఎంతో అమూల్యమైనవి. హెర్క్యులిస్‌ను వాడండి మీరిచ్చే పరవసైన వెలకు అది అమోఘమైన సైకిల్.

ఎడియాల్ యారీ
లిమి సైకిల్స్ ఆఫ్ లిమిటెడ్—నెంబరు 53
హైదరాబాద్ ట్యూడర్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మహబూబ్
హెర్క్యులిస్ సైకిల్ & పార్ట్స్ కంపెనీ యు.కె వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కుగల ఉత్పత్తి
తప్పక కొనవలసినవారు

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1)

ఈ వారంలోని ఎక్కువభాగం మీకు అనుకూలమైన వాతావరణాన్నే ఏర్పాటు చేయగల్గుతుందని చెప్పవచ్చు. కొంత కాలం గానిలచిపోయిఉన్న ముఖ్యమైన పనులు కొన్ని మరల ప్రాధాన్యతకు తీసుకొని రాబడటమూ వాటిలో మీకు విజయం లభించటమూ సూచింపబడుతున్నాయి. కాని మీరీ వారమంతా నిర్విరామంగా కృషిచేయవలసియే ఉంటుంది. తత్కారణంగా మీ ఆరోగ్యంలో కొంత లోపం కలగటం మాత్రం తప్పనిసరి కావచ్చు. మీ కుటుంబమందలి వ్యక్తుల ఆరోగ్యం మీకు పూర్తి సంతృప్తినిచ్చేదిగా ఉండకపోయినా వారు మీకు అన్ని విధాలా తమ సహకారాన్ని అందజేస్తూ ఉండటంచేత మీ కే మీ లోపమనిపించదు. వారాంతంలో మీ కేమైనా శుభవార్త లందగల వీలున్నది. మీ ఆర్థిక పరిస్థితి గత వారం కంటె మెరుగైనదిగానే ఉంటుందని చెప్పవచ్చు. మీకు యితరుల నుండి రావలసిన డబ్బు సకాలంలో మీ చేతికి అందుతుంది. ఖర్చులు అధికంగా ఉన్నప్పటికీ మీ రీ వారంలో ఆర్థికయిబ్బందిని ఎదుర్కొనవలసిన అవసరం ఉండదు. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు అభివృద్ధికరంగానే సాగిపోతాయి కోర్టుకు సంబంధించిన విషయాలలోనూ స్పెక్యులేషన్‌లోనూ జాగ్రత్త అవసరం.

వృషభం

(కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఈ వారపు ఆద్యంతాలు మీ కనుగుణమిగిలిన అన్ని దినాలలోనూ ఏదోరీతిగా మీ చేతికి డబ్బు అందుతూనే ఉంటుంది. ఖర్చులు కూడా అధికంగానే ఉన్నప్పటికీ మీరీ వారాంతానికి కొంతయినా తప్పక నిలువ చేసుకోగల్గుతారని చెప్పవచ్చు. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో త్వరితమైన అభివృద్ధి సాధింపబడగల్గుతుంది. కోర్టుకు సంబంధించిన విషయాలలోనూ, స్పెక్యులేషన్‌లోనూ కూడా మీకు విజయమే సూచింపబడుతోంది. మీ కుటుంబ వాతావరణం ఈ వారంలో మీకు మనశ్శాంతినీ, ఉత్సాహాన్నీ అందజేయగల్గుతుంది. మీ కే మీ లోపమనిపించదు. వారాంతంలో మీ కేమైనా శుభవార్త లందగల వీలున్నది. మీ ఆర్థిక పరిస్థితి గత వారం కంటె మెరుగైనదిగానే ఉంటుందని చెప్పవచ్చు. మీకు యితరుల నుండి రావలసిన డబ్బు సకాలంలో మీ చేతికి అందుతుంది. ఖర్చులు అధికంగా ఉన్నప్పటికీ మీ రీ వారంలో ఆర్థికయిబ్బందిని ఎదుర్కొనవలసిన అవసరం ఉండదు. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు అభివృద్ధికరంగానే సాగిపోతాయి కోర్టుకు సంబంధించిన విషయాలలోనూ స్పెక్యులేషన్‌లోనూ జాగ్రత్త అవసరం.

మిథునం

(మృగశిర, 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3)

ఈవారపు ద్వితీయార్ధంలోమాత్రమే మీ కుటుంబ వాతావరణం మీకు సుఖసంతోషాలను అందజేయ గల్గుతుంది ప్రథమార్థభాగంలో మీ పైన అనేక బాధ్యతలు ఉండటంవల్ల మీకు విశ్రాంతి ఏమాత్రమూ లభించకపోవచ్చు. దానికి తోడు మీ కుటుంబమందలి వ్యక్తుల మధ్య ఏవో భేదాభిప్రాయాలు ఏర్పడటమూ, వాటిని సరిదిద్దటంకోసం మీరు కొంత సమయాన్ని వినియోగపరచవలసి యుండటమూ మీలో కొంత చికాకు కల్గించవచ్చు. మీ రీ వారాంతంలో తలపెట్టిన కార్యక్రమాలు ద్వితీయార్థంలో మాత్రమే విజయవంతం కాగల సావకాశం ఉంది. ప్రథమార్థంలో మీ ప్రయత్నాలకు తగిన సత్ఫలితాలు కలుగకపోవచ్చు. మీరీ వారంలో ఎవ్వరితో ఏవిధమైన సంప్రదింపులు జరిపినా చాలా జాగ్రత్త వహించి యుండటమే అవసరం. మీ ఆరోగ్యం విషయంలో కూడా మీరు తగుమాత్రం శ్రద్ధ వహించవలసి యుండుంది మీ ఆర్థిక పరిస్థితి ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగలదు. ప్రథమార్థంలో మీరు ఇతరులకు జాకీలు చెల్లించవలసియుండటమూ సరియైన సమయంలో మీ చేతికి డబ్బు అందకపోవటమూ మీలో కొంత ఆందోళన కల్గించవచ్చు. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో ఏవో చిక్కు పరిస్థితులు ఎదురౌతూనే ఉంటాయి. కోర్టుకు సంబంధించిన విషయాలూ స్పెక్యులేషన్‌నూ ఈ వారంలో లాభదాయకం కాజాలవు.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

మీ ఆర్థిక పరిస్థితి యిదివరలో కంటే ఏ కొంతయినా మెరుగుగానే ఉంటుందని భావించవచ్చు. ఈ వారపు ప్రథమార్థ భాగంలో మీ చేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందగల్గుతుంది. ద్వితీయార్థంలో ఖర్చులు అధికంగా ఉన్నప్పటికీ మీ కేమీ యిబ్బంది కలుగదనే చెప్పవచ్చు. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో త్వరితమైన అభివృద్ధి సాధింపబడగల్గుతుంది. కోర్టుకు సంబంధించిన విషయాలలోనూ స్పెక్యులేషన్‌లోనూ ఏ కొంతయినా అనుకూల ఫలితాలు కలుగగల సావకాశం ఉంది మీ కుటుంబ వాతావరణం సర్వసాధారణంగా మీకు మనశ్శాంతినీ, ఉత్సాహాన్నీ అందజేయ గలదిగానే ఉంటుంది ఈ వారపు ప్రథమార్థ భాగంలో మీ గృహానికి అతిథులు విచ్చేయటమూ, మీరు వారిని ఏ తగాదా లేకుండా ఆదరించి వారి మన్నన పొందగల్గుటమూ సూచింపబడుతున్నాయి. మీరీ వారంలో ఏ ముఖ్య కార్యక్రమాలు తలపెట్టినా వాటిని ఈ వారపు ప్రథమార్థంలోనే పూర్తిచేయ ప్రయత్నించటం మంచిది. ద్వితీయార్థంలో మీ కంతగా అనుకూలమైన పరిస్థితులు ఏర్పడకపోవచ్చు. మీరీ వారంలో చేసే ప్రయత్నాలు ఏ కొంతయినా లాభదాయకమే కాగల్గుతాయి. మీ ఆరోగ్యం సంతృప్తికరంగానేఉంటుంది.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1)

ఈ వారపు ప్రథమార్థ భాగంలో మీరు మీకు సంబంధించిన అన్ని రంగాలలోనూ అభివృద్ధిని సాధిస్తూ ముందుకు పోగల సావకాశం ఉంది. ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు మీకు లభిస్తూనే ఉంటాయి. ద్వితీయార్థంలో మాత్రం కొన్ని ముఖ్యవిషయాలపై మీరు యితరులతో తగాదాలకు దిగవలసిన అవసరం ఏర్పడవచ్చు. మీ ఆరోగ్యం సంతృప్తికరంగానే ఉంటుంది ఈ వారపు ప్రథమార్థ భాగంలో మాత్రమే మీ కుటుంబ వాతావరణం మీ మనస్సుకు ఆనందోత్సాహాలను అందజేయగల్గుతుంది. ద్వితీయార్థంలో మీ పిల్లల ఆరోగ్యంలో కొంత లోపం కలగటమూ, మీరు ఈ విషయంలో కొంత ఆందోళన చెందటమూ తప్పనిసరి కావచ్చు. మీ ఆర్థికస్థితి సర్వసాధారణంగా మీకు తృప్తినీయగలదిగానే ఉంటుంది. ఖర్చులు చాలా ఎక్కువగానే ఉన్నప్పటికీ అవసరాలకు సరిపోయే డబ్బు ఎప్పటికప్పుడు మీ చేతికి అందుతుండటంచేత మీ కేమీ యిబ్బంది అనిపించదు. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు అభివృద్ధికరంగానే సాగిపోతాయి. కోర్టుకు సంబంధించిన విషయాలలో విజయం లభించగల వీలున్నది. కాని స్పెక్యులేషన్‌లో మాత్రం చాలా జాగ్రత్త అవసరం.

కన్య

(ఉత్తర 2, 3, 4, హస్త, చిత్త 1, 2,)

మీ కుటుంబవాతావరణంఈవారంలో మీ కెంతో ఆనందోత్సాహాలను అందజేయగలదిగా ఉంటుందని చెప్పవచ్చు. ఈ వార మధ్యంలో మీకు మీ బంధుమిత్రులతోనూ మీ కుటుంబమందలి వ్యక్తులతోనూ కలసి ఏ దగ్గరి ప్రదేశానికైనా విహార యాత్రగా వెళ్లి ఆనందించటం జరుగవచ్చు. వారాంతంలో మాత్రం మీ పిల్లల ఆరోగ్యంలో జాగ్రత్త అవసరం. మీ ఆర్థిక పరిస్థితిని గూర్చి మీకీ వారంలో ఏ మాత్రమూ చింతించ వలసిన పనిలేదు. ఈ వారపు ఆద్యంతాలలో మీరు ఎదురుచూచిన డబ్బు సకాలంలో అందకపోయినా వార మధ్యంలో మీకు మంచి ధనలాభం సూచింపబడుతూండటం వల్ల మీకు ఏమీ ఇబ్బంది కలుగదని నిశ్చయంగా చెప్పవచ్చును. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు అభివృద్ధికరంగానే సాగిపోతాయి కోర్టుకు సంబంధించిన విషయాలూ, స్పెక్యులేషనూ ఈ వార మధ్యంలో ఏ కొంతయినా అనుకూలఫలితాలనియగల వీలున్నది. మీరీ వారంలో తలపెట్టిన కార్యకలాపాలకు మెదట్లో కొన్ని ఆటంకాలు ఏర్పడినప్పటికీ మీ కేమీ చింతించవలసినపనిలేదు. వార మధ్యంలో మీ కార్యక్రమాలు విజయవంతం కాగల్గుతాయి. మీ ఆరోగ్యం విషయంలో తగు ముందు జాగ్రత్తలుతీసుకొనుటయే మంచిది.

తుల

(చిత్త 3, 4, స్వాతి విశాఖ 1, 2, 3)

ఈవారపు ప్రథమార్థభాగంలోనప్పుడు మీచేతికి అందుతుందని మీరు ఎదురుచూచినడబ్బు సకాలంలో అందకపోవచ్చు. కాని ధనాభావ కారణంగా మీ కార్యక్రమాలు నిలుపుదల చేయవలసిన అవసరంమాత్రం ఏర్పడదు. ద్వితీయార్థంలో మీకు మంచి ధనలాభములుసూచింపబడుతున్నాయి. ఖర్చులు అధికంగా ఉన్నప్పటికీ మీరీవారాంతానికి తగినంత ఎక్కువమొత్తాన్నే నిలువ చేసుకొనగల సావకాశంఉంది. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో త్వరితమైన అభివృద్ధి సాధించబడగల్గుతుంది. కోర్టుకు సంబంధించిన విషయాలూ, స్పెక్యులేషనూ, వారాంతంలో మీకుకుళ్ళ ఫిర్యాదులను అందజేస్తాయి. మీ కుటుంబవాతావరణం మీకు ఆనందోత్సాహాలను అందజేయగలదిగానే ఉంటుంది. కాని మీరు మీ పిల్లల ఆరోగ్యం విషయంలో తగు ముందుజాగ్రత్తలు తీసుకొనక తప్పదు. మీరీవారంలో తలపెట్టిన కార్యక్రమాలలో చాలాభాగంఈవారపుద్వితీయార్థ భాగంలో విజయవంతం కాగల సావకాశం ఉంది. ఈవారమంతా మీరు ఉన్నతస్థాయిగలవ్యక్తులతో కలసిమెలసి తిరుగుటలోనే ఉంటారు. కాని వాటివల్ల మీకు అవసరమైనప్పుడు ఈవారాంతంలోమాత్రమే లభిస్తుంది. శుక్ర, శని వారాలలో శుభవార్తలవైపు ఆదరవచ్చు.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఈవారపు ఆద్యంతాలు మీకు అన్ని విధాలా అనుకూలమైనవని చెప్పవచ్చు. మీరీవారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు ఈ నిముయాలలోనే విజయవంతం కాగల్గుతాయి. మీరు మీ ఆశయసిద్ధి కోసం నిర్విరామంగా కృషిచేయవలసి వచ్చినా, మీ స్నేహితుల సహాయ సహకారాలు మీకు లభిస్తూ ఉండడంవల్ల మీ కార్యక్రమాలలో విజయాన్ని తప్పక సాధించగల్గుతారు మీ ఆరోగ్యం విషయంలో తగుజాగ్రత్త అవసరమనియే చెప్పవలసియున్నది. మీ కుటుంబ వాతావరణం సర్వసాధారణంగా మీ మనస్సుకు శాంతినీ, ఉత్సాహాన్నీ అందజేయగలదిగానే ఉంటుంది. వారమధ్యలోమాత్రం మీ కుటుంబమందలి వ్యక్తుల ఆరోగ్యంలో కొంత లోపం కలగటమూ మీరు తగుమాత్రం శ్రద్ధ వహించవలసి యుండటమూ సూచింపబడుతున్నాయి. మీ ఆర్థిక పరిస్థితి ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగలదు. ప్రథమార్థంలో మీరు ఇతరులకు జాకీలు చెల్లించవలసియుండటమూ సరియైన సమయంలో మీ చేతికి డబ్బు అందకపోవటమూ మీలో కొంత ఆందోళన కల్గించవచ్చు. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో ఏవో చిక్కు పరిస్థితులు ఎదురౌతూనే ఉంటాయి. కోర్టుకు సంబంధించిన విషయాలూ స్పెక్యులేషన్‌నూ ఈ వారంలో లాభదాయకం కాజాలవు.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

మంగళ, బుధవారాలలో మాత్రమే మీచేతికి డబ్బు అందగల్గుతుంది. కాని అది ఎక్కువమొత్తంగానే ఉండటంచేత మిగిలిన దినాలలో మీరు చేయవలసిన ఖర్చులకైడబ్బులేకయిబ్బందిపడటంఅంటు జరుగదు, మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో త్వరితమైన అభివృద్ధియే సూచింపబడుతోంది. కోర్టుకుసంబంధించిన విషయాలూ స్పెక్యులేషనూ కూడా వారమధ్యంలో ఏ కొంతయినా మీకు అనుకూల ఫలితాలనీయగల సావకాశంఉంది మీ కుటుంబ వాతావరణం ఈవారమంతా మీకు ఆనందోత్సాహాలను అందజేయగలదిగానే ఉంటుందని చెప్పవచ్చు. మీ బంధుమిత్రులూ, మీ కుటుంబమందలి వ్యక్తులూ, మీకు అన్నివిధాలా తమ సహకారాన్ని అందజేస్తూనే ఉంటారు.

మకరం

(ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం. ధనిష్ఠ 1, 2,)

ఈ వారంలోని ఎక్కువ భాగంలో మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతూనే ఉంటుంది. కాని ఖర్చులు కూడా చాలా ఎక్కువగానే ఉండటంచేత మీరీవారంలో ఏ మాత్రమూ మిగులుకొనలేక పోవచ్చు. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలకు కొన్నిశాశ్వతిక అవరోధాలు ఏర్పడినప్పటికీ వాటిని అతిక్రమించి మీరు విజయాన్నే సాధించగల్గుతారు. కోర్టుకుసంబంధించిన విషయాలూ స్పెక్యులేషనూ ఈవారంలో లాభదాయకమే కాగల సావకాశంఉంది మీరీవారంలో తలపెట్టిన కార్యకలాపాలలో చాలాభాగం మీకు విజయాన్ని చేకూర్చేవిగా ఉంటాయనే చెప్పవచ్చు. కాని మీరు మీ ఆశయసిద్ధికోసం నిర్విరామంగా కృషిచేయవలసి యుంటుంది. యంత్ర పరికరాలవల్ల మీ శరీరానికి హాని కలుగకుండానూ మీ ఆరోగ్యంలో లోపం కలుగకుండానూ మీరు జాగ్రత్త పడటం అవసరం. మీ కుటుంబ వాతావరణం ఈవారం మీకు మనశ్శాంతినీ ఉత్సాహాన్నీ అందజేయగలదిగానే ఉంటుంది. వారాంతంలో మాత్రం మీ పిల్లల ఆరోగ్యవిషయంలో మీరు తగు ముందుజాగ్రత్తలు తీసుకొనవలసి యుంటుంది.

కుంభం

(ధనిష్ఠ, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

మీరీవారమంతా ఉన్నతస్థాయి గల వ్యక్తులతోకలసి మెలసి తిరుగుతూనే ఉంటారు. కాని అనుకున్నంత తేలిగా మీ కార్యక్రమాలలో మీరు విజయాన్ని సాధించలేక పోవచ్చు. అడుగడుగునా ఏవో ప్రతిబంధకాలు ఏర్పడుతూ ఉండటం. వాటిని తొలగించుకుంటూ మీరు ముందుకుపోతూఉండటం సూచింపబడుతోంది. మీ ఆరోగ్యం లోపం కలుగకుండా మీరు తగుముందు జాగ్రత్తలు తీసుకొనటం అవసరమే కాగలదు. మీ ఆర్థికపరిస్థితిని గూర్చి మీ రేమాత్రమూ చింతించవలసిన పని లేదు. ఈవారమంతా మీచేతికి ఏదోరీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది. కాని ఖర్చులుకూడా అధికంగానే ఉండటం వల్ల మీరీవారంలో ఎక్కువమొత్తాన్ని మీ భవిష్యదవసరాలకోసం నిలువ చేసుకొనలేకపోవటం జరుగవచ్చు. వారాంతంలో మీకేవైనా శుభవార్తలు దగలవీలున్నది మీ ఆర్థికస్థితిని గూర్చి మీరీవారంలో ఏమాత్రమూ చింతించవలసినపని లేదు. ఖర్చులు అధికంగా ఉన్నప్పటికీ మీ ఆదాయం ఖర్చులకంటే ఎక్కువగానే ఉండటంచేత మీనిలువలు ఏ కొంతయినా వృద్ధిచెందగల్గుతాయి. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో క్రమక్రమవృద్ధి సూచింపబడుతోంది. కోర్టుకు సంబంధించిన విషయాలూ, స్పెక్యులేషనూ ఈ వారంలో మీకు విజయాన్ని చేకూర్చగల్గుతాయి.

మీనం

(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

మీరీవారమంతా ఏదోరీతిగా అధికమైన మొత్తాలలో డబ్బు అందుతూనే ఉంటుంది. ఖర్చులు కూడా అంత ఎక్కువగా లేకపోవటంచేత మీనిలువలు ఎగినంతగా వృద్ధిచెందుతాయనే చెప్పవచ్చు. మీ వృత్తివ్యాపార ఉద్యోగాలు త్వరితగతిని అభివృద్ధిని సాధిస్తూ ఉంటాయి. కోర్టుకుసంబంధించిన విషయాలలోనూ, స్పెక్యులేషన్‌లోనూ ఘనవిజయం సాధింపబడవచ్చు. మీ కుటుంబ వాతావరణం ఈవారమంతా మీ మనస్సుకు ఆనందోత్సాహాలను అందజేయగలదిగానేఉంటుంది. మీగృహంలో గాని మీ బంధుమిత్రుల గృహాలలోగాని ఈ వారాంతంలో ఏవైనా శుభకార్యాలు జరగటమూ, మీరు వాటిలో ఉత్సాహంతో పాల్గొని ఆనందించటమూ సూచింపబడుతున్నాయి. మీరీవారంలో తలపెట్టిన కార్యక్రమాలన్నీ విజయవంతమే కాగల్గుతాయని చెప్పవచ్చు. ఉన్నతస్థాయిగల మీ మిత్రులు సహాయంతో తమ సహకారాన్ని అందజేయటంచేత మీరు మీకు సంబంధించిన అన్నిరంగాలలోనూ అభివృద్ధిని సాధించగలుతారు. మీ ఆరోగ్యం సంతృప్తికరంగానే ఉంటుంది.

ఈవారం గ్రహబలం

22-12-1968 నుండి 28-12-1968వరకు

రచన: ప్రొఫెసర్ మూర్తి, ఎం. ఎ. మేనేజింగ్ డైరెక్టర్
ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ(రిజిస్టర్డ్)చిక్కడపల్లి.
మెయిన్‌రోడ్ హైదరాబాద్-20

నిధి

(గవచేజి తరువాయి)

రావడానికి వీల్లేదు. నన్నడగకండి..."

నేను వదల్లేదు.

"నా కర్థమైంది. పోనీ ఎక్కడ ఉన్నదో యైనా చెప్పండి...ఒకసారి వెళ్ళి చూసి వస్తాను. కనీసం" అన్నాను.

"నన్ను బాధించకండి...అక్కడ లేవు మరి అడిగకండి ... ఎప్పుడో ముప్పదు దళాబాలకుపైన ... కొన్నాళ్ళకి ఇంకా ఉటాయా..." అని నిట్టూర్పు విడిచేడు.

ఇహ ఈ మొండి వానితో లాభం లేదని ఇంటికి వచ్చేను.

శర్మ అరుగుమీద కూర్చునిఉన్నాడు. ఏదో ఆలోచిస్తున్నవాడిలా. నన్ను చూసి లేచి నుకున్నంత అయింది ... అన్నాడు.

"శర్మ...ఇహ లాభంలేదు...వాడి" అన్నాను.

"ప్రయత్నించాలి—చక్రవర్తి అల్ల రాయుడు. వార్నానన్న పోయిం తర్వాత మీతోమీరుతున్నాడని విన్నాను. కొత్తపేటలో ఎవరో నీలవేణి అని ఉన్నదట ... అస్తమానమూ అక్కడే ఉంటాడు." అన్నాడు. కొంత ఆలోచన మెరసింది.

చక్రవర్తి రసికుడుగాబట్ట ఏమైనా చేయగలడు.

ఇప్పుడేవస్తానని శర్మతో చెప్పి కొత్త పేట బయలు దేరేను హాళ్ళతి పిళ్ళనీ అడిగి ఆమె ఇల్లు కనుక్కున్నాను. ఇంట్లో అడుగుపెడ్తూనే... రివాల్వింగ్ చైర్‌లో అటూ ఇటూ తిరుగుతూ సన్నగా పాటపాడుతోంది.

నన్ను చూసి కొంచెం దిగ్భ్రమ చెందినట్టుగా తెల్లబోయింది. అది సంసారుల ఇల్లులా లేదు. ఈ ఇంట్లోకి ఎందుకు కాలుపెట్టేనా అనుకున్నాను. అందంగా సాజాత్తూ అప్సరసలావుంది వయ్యారం వలకపోస్తూ.

నేను మీతో కొంచెం పనివుండి వచ్చాను. మరోలా అనుకోకండి...అని ప్రారంభించాను.

ఆమె నావైపు చూస్తూ రివాల్వింగ్ చైర్‌లోంచి లేవలేదు.

నేను చెప్పడం మొదలుపెడ్తే అదో కథగా ఉంటుంది. మానాన్నగారి ఉపోద్ఘాతం కొంత చెప్పింతర్వాత ఆమె నావైపు పులిలాగా చూసింది. రెండుమూడు అద్దాల బీరువాలు కూడా ఉన్నాయి. అని లోపల చూపించింది. అవతల గదిలో కొన్ని పెయింటింగ్స్ కూడా ఉన్నాయి. చక్రవర్తి నాన్నగారు మీ నాన్నగారు పోయింతరువాత ఈ పెయింటింగ్స్ బాగున్నాయని ఖరీదు చేసేరట. నాకు పెయింటింగ్స్ అంటే చాలా ఇష్టం. నా మోజు చూసి చక్రవర్తిగారు నాకు ప్రజంటుచేసేరు.

పెయింటింగ్స్ ఎంత బాగున్నయో చూడండి...నేను పెయింటింగ్స్‌వైపు, రివాల్వింగ్ చైర్‌వైపూ, అద్దాల బీర్వాలవైపు చూస్తూ కూర్చున్నాను.

"మీరు చాలా బాధపడ్తున్నారు గతాన్ని మరచిపోండి..." అన్నది నెమ్మదిగా నామీద సానుభూతి చూపిస్తూ...

"మీ రడిగినంత ఖరీదు ఇస్తాను... అవితిరిగిఇవ్వడానికిమీకభ్యంతరమా?..."

"నేను కోరినఖరీదు మీ రివ్వలేరు... అని అమూల్యం..." అన్నది.

"పోనీ చక్రవర్తి అనుమతిస్తే...ఇవ్వగలరా..."

"చక్రవర్తికి నేనిచ్చింది తిరిగి ఇవ్వగలరా కనుక్కోండి"—తిరిగి ఇవ్వగలిగితే నా కర్థ్యతరంలేదు—ఈ కుర్చీ అదృష్టం ఏమిటో. ఈ కుర్చీలో కూర్చుంటే... నేను పొందే ఆనందం వర్ణించలేను. కుర్చీలో కూర్చుని పెయింటింగ్స్ చూస్తుంటే ... టైమే తెలియదు..."

ఆమెకు ఎలా సమాధానం చెప్పాలో తెలియలేదు. కన్నీరుతో కళ్లు బరువుగా ఉన్నాయి. ఇంత లాభంలేదని లేవబోతుంటే...నీలవేణి ముందుకువచ్చి

నాకు కొంత వ్యవధి ఇవ్వండి...సమస్యా లోచించుకోనీండి...సాయంత్రం ఓపారి వస్తే తీరుబాటుగా మాటాడుకుందాం చక్రవర్తి వచ్చేవేళ అయింది

* * *

నే నాడిపోయి చిక్కమొహంతో ఇంటికివచ్చేను శర్మ ఆశ్చర్యపడలేదు ఈ విషయం జానకిరామయ్యగారికి చెప్పడం ఇష్టంలేదు నాకు జానకిరామయ్యగారికి మళ్ళీకొంచెం అయిష్టం ఎక్కువైంది అన్నాడు శర్మ

ఆరోజు రాత్రి నాకు నిద్రపట్టలేదు శర్మ పగలల్లా మందులతోపం కాట్టుకోవడం తిన్నగా అలసి నిద్రపోయి నాడు లలితమ్మగారు జానకిరామయ్యగారి మంచందగ్గర్లో కూర్చున్నది నాకు రివాల్వింగ్ చైర్‌లో కూర్చుని తియగుతున్నట్టే ఉంది ఊలో ఇంత ఎంత మందిలో ఎదుగున్నవాళ్ళని చూచాడ మముకున్నను కష్టాలలో ఉన్నవుడు ఎవరూ ఆదుకోరు కాస్త పచ్చగా బావుంటే ఓహో ఓహో అంటారు. నీకేంఅదృష్ట వంతుడివి అంటారు.అమూల్లోనే ఆలసట నీస్తుంది అయినా నా నాన్నగారి హృదయంలో ఉన్న జాలి వరూచెప్పుకోదగ్గ వాళ్ళూ ఎవరున్నా వాళ్లూలేరు.

మళ్ళాటి పొద్దున లాగే ప్రయాణం అయి వెళ్ళామనుకున్నట్టే జానకిరామయ్యగారితోనూ చెప్పేసి బయలుదేరేను ఈ ఊరిలో యిక ఉండలేకపోయాను. ఆతరం వెరు ఈతరం వేరు. టెలివిజన్ మాయాయ సూటిక్ కోటిక ఎక్కడో జానకిరామయ్యగారింటికాలు ఎక్కడుంటారు ఆ కుర్చీ బువాలు తెలుపు. నీలవేణి కేంతెలుస్తుంది అయినా అక్కడే నీలవేణి ఇంట్లో ఉండడం బాగోలేదు అనిపించింది అయినా ఒకరు కొమ్మన్న వస్తువుమీద నాకేం అధికారం లేదు. నీలవేణి విషయం జానకిరామయ్యగారితో చెప్తేతాలాబాధపడ్తారు. ఈ వృద్ధాప్య లో ఆయన్ని బాధపెట్టడం సబబుగాదు

ఇలా అనుకుకటూ ఉండగా లలితమ్మగారు నెమ్మదిగాబయటకువచ్చింది. ఆమెను చూడగానే నేను లేచి కూర్చున్నాను. నన్ను లోపలకురమ్మనిఅన్నది శర్మకూడా లేచేడు.

జానకిరామయ్యగారిని నేను, శర్మ కలసి మంచంమీదనుండిక్రిందికిదించేము ఆయనకు ఇష్టమైనగది ఇది. ఇక్కడే ఆయన ఎప్పుడూ పజిల్స్...అవీ పూర్తి చేస్తుంటారు. బయటకు వద్దు అన్నాడు శర్మ...లలితమ్మగారు శర్మను కౌగలించుకుంది. ఎందుకో ఎవ్వరికీ దుఃఖం రాలేదు. జానకిరామయ్యగారిని చూస్తుంటే భౌతికంగా ఆయనప్రాణం పోయినా...ఆముఖ లో వెలుగు కన్పిస్తూనే వుంది. నేను శర్మా చెరొక పక్కనా కూర్చున్నాము. లలితమ్మగారు భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నది. ఆ ఇంటి దీపం ఆరిపోయింది. ఆ దీపం ఇచ్చిన వెలుగు ఎంతమందికో వ్యాపించింది.

కర్మకాండలూ అవీ అయితరువాత నేను బయలు దేరి వచ్చేశాను జానకిరామయ్యగారిని ఎప్పుడూ మరచిపోలేను.

* * *

నేను తిరిగి వచ్చిన కొద్దిరోజుకు చక్రవర్తి దగ్గరనుండి ఉత్తరం వచ్చింది. రివాల్వింగ్ చైర్, అద్దాల బీర్వాలు, పెయింటింగ్స్, పుస్తకాలుమొదలైనవి నా అడ్రసుకు పంపిస్తున్నాననీ జాగ్రతగా దాచిపెట్టమనీ...నీలవేణి సంగతి వ్రాయలేదు. వ్రాయడానికి ముఖంచెల్లదు. ఉత్తరంలో ఇంకా ఇలా వ్రాశాడు: ఇవి ఒక గొప్ప వ్యక్తికి సంబంధించిన వస్తువులు. నేను వాటిని కాపాడటానికి గూడా అర్హుణ్ణి గాదు. నన్ను క్షమిస్తారనుకుంటాను. మీ రెవరైనా దీనుచూచుకుని ఈ ఊరువచ్చినా ఆతిథ్యం తప్పక స్వీకరిస్తారని ఆశిస్తున్నాను అని.

నా నిధి నాకు దొరికింది!

ఆ కుర్చీలో నా కాపాడాలిపని.....

(అయిపోయింది)

సరేలేవోయ్, అమూల్ స్ప్రే
లో హెచ్చుగా,
శ్రేష్ఠమైన ప్రోటీనులున్నాయి.
మరి నాకేమిటి లాభం ?

తేలిక. అమూల్ స్ప్రేలో
ప్రోటీనులు నీ మెదడును,
శరీరమును తొందరగా,
బలంగా పెరిగేటట్లు చేస్తుంది.

మీబిడ్డ మొదటి సంవత్సరములో త్వరత్వరగా పెరుగుతారు. ఈవ్యవధిలోనే తన పుట్టుక బరువు మూడురెట్లు చేసుకోవాలి. అమూల్ స్ప్రేలో మీబిడ్డ మెదడు, శరీరం పెరుగుదలకు తగినట్టుగా హెచ్చుగా ప్రోటీనులున్నాయి. పాలను గురించి బాగుగా తెలిసిన అమూల్ దీనిని మేలైన, స్ప్రేడ్రైయింగ్ పద్ధతిద్వారా తయారుచేస్తారు. (ఇప్పుడు అమెరికాలో శిశువాహారాలన్ని యీ ఆధునిక పద్ధతిద్వారానే తయారుచేస్తున్నారు.) స్ప్రేడ్రైయింగ్ చేసేటప్పుడు పాలను జాగ్రత్తగా, మరొకప్పటికంటె తక్కువ ఉష్ణోగ్రతలో చికిత్స చేస్తారు. ఇందువల్ల, పాలప్రోటీనులయొక్క శ్రేష్ఠత ఎక్కువగ నిలిచియుంటుంది.

అమూల్ స్ప్రేలో విటమిన్లు (మొత్తం ఏడు), కార్బోహైడ్రేట్లు, ఖనిజాలు—నిజానికి మీబిడ్డ నత్వరంగా, పుష్టిగా పెరగడానికి కావలసినవన్ని—